
ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

సంపుటి:13 | సంచిక:152 | శుక్రవారం | అక్టోబర్ 18, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana



## తడ సమీపంలో తీరం దాటిన వాయుగుండం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీరం దాటింది. నెల్లూరు జిల్లా తడ సమీపంలో తీరం దాటిన వాయుగుండం ప్రస్తుతం తీవ్ర అల్పపీడనంగా బలహీనపడొచ్చనే అంచనాలున్నాయి. గడిచిన 6 గంటలుగా 22 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం తీరాన్ని తాకిందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో వర్షాలు పడుతాయని అధికారులు తెలిపారు.వాయుగుండం ప్రభావంతో ఉత్తర తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. అదేవిధంగా దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురస్తాయని, మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశముందన్నారు..ఇక నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, వైఎస్సార్ కడప, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భావిస్తున్నారు. కోస్తాంధ్రలోని నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదముందని తెలిపారు. చిత్తూరు, వైస్సార్ జిల్లాల్లో వాగులు, వంకలు ఆకస్మిక వరదలతో పొంగిపొర్లుతాయని వెల్లడించారు. తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల తీరప్రాంతాల్లో 45 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ఐఎండీ వెల్లడించింది. మధ్యాహ్నం వరకూ తీరం అలజడిగానే ఉంటుందని తెలిపింది. కృష్ణపట్నం, నిజాంపట్నం, మచిలీపట్నం వరకు పోర్టులకు మూడో నంబరు, కాకినాడ, గంగవరం, విశాఖపట్నం, కళింగపట్నం పోర్టులకు అధికారులు ఒకటో నంబరు హెచ్చరికలు జారీ చేశారు..విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో సముద్రపు అలలు 1.5 మీటర్ల ఎత్తున ఎగసిపడతాయని ఐఎండీ తెలిపింది. అదేవిధంగా ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అలలు ఎగసిపడతాయని వెల్లడించింది.

## అప్రమత్తంగా ఉండండి.. అధికారులతో చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాష్ట్రంలో భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో గురువారం ఉదయం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితిని ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడినట్లు జిల్లాల అధికారులు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలు, చెరువులు, వాగుల పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.



మిగతా 2లో



## నూతన, అత్యుత్తమ విధానాలతో పెట్టుబడిదారులకు ఆహ్వానం పలుకుతున్నాం

**-హర్యానా సీఎంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం**
**-హాజరైన సీఎం చంద్రబాబు**
**-పెట్టుబడిదారులకు సాదర స్వాగతం పలికిన వైనం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రం ఇప్పుడు నూతన, అత్యుత్తమ విధానాలతో పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలుకుతోందని అన్నారు. పారిశ్రామిక రంగంలో విశేష అనుభవం ఉన్నవారితో రాష్ట్ర పారిశ్రామిక విధానానికి రూపకల్పన చేశామని, ఏపీ ఇప్పుడు పూర్తిగా వ్యాపార, పారిశ్రామిక అనుకూల రాష్ట్రమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీలో పెట్టుబడులకు ఇంతకంటే మంచి తరుణం లేదని పిలుపునిచ్చారు. హర్యానా సీఎంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారోత్సవానికి చంద్రబాబు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఏపీ పెట్టుబడిదారులకు స్వర్గధామంలా ఉందన్నారు. రాష్ట్రంలో కొత్త పెట్టుబడుల కోసం ఎదురు చూస్తున్నామని చెప్పారు. ఉత్తేజకరమైన అభివృద్ధి పథంలో తమతో సహకరించాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.

## అమెరికాలో ఐటీ సినర్జీ సదస్సుకు హాజరుకానున్న మంత్రి నారా లోకేశ్

2లో



## హరియాణా సీఎంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం

- మోదీ, చంద్రబాబు హాజరు

**-రాష్ట్ర సీఎంగా వరుసగా రెండోసారి నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం**
**-ఆయనతో ప్రమాణం చేయించిన రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ**
**-ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన ప్రధాని మోదీ, అమిత్ షా, పలు రాష్ట్రాల సీఎంలు**
**-హర్యానాలో వరుసగా మూడోసారి కొలువుతీరిన బీజేపీ ప్రభుత్వం**

2లో



## దేశంలోనే బలమైన పార్టీగా ఎదగాలి

-విలువలు, విశ్వసనీయత లేని రాజకీయాలకు అర్థం లేదు
-జమిలి అంటున్నారు..
ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆర్గనైజ్డ్‌గా ఉండాలి
-మనం అమలు చేసిన హామీలే మనకు శ్రీరామ రక్ష
-పార్టీ కమిటీలన్నీ కూడా సోషల్ మీడియాకు అనుబంధం కావాలి
-దేశంలో అత్యంత బలమైన పార్టీగా వైయస్ఆర్‌సీపీ తయారు చేయాలి
-వైయస్ఆర్‌సీపీ వర్క్‌షాపులో పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి: నాలుగు నెలల్లో ఇంతటి అధ్వాన్నమైన పాలన ఎప్పుడూ చూసి ఉండమని వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇలాంటి సమయంలో మనం చేసిన మంచి పనులను ప్రజలు గుర్తిస్తారని చెప్పారు. అధికారం ఈరోజు ఉండొచ్చు.. లేకపోవచ్చు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలన్నారు. అధికారం కోసం చంద్రబాబు అబద్ధాలకు రెక్కలు కట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతం టీడీపీ నేతలు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితులు లేవన్నారు. వైయస్ జగన్‌మోహన్ రెడ్డి తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు హాజరయ్యారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తగిన సమయం ఉంటుంది. పార్టీని మరింత పటిష్టం చేయడానికి మంచి అవకాశం ఉంది. ప్రతిపక్షంగా, అధికారంలోనూ, మళ్లీ ఇప్పుడు ప్రతిపక్షంగా పార్టీ కొనసాగుతోంది. 15 ఏళ్లలో పార్టీ ప్రస్థానం ముందుకు సాగింది. కాకపోతే మనం ఆర్గనైజ్డ్‌గా యుద్ధం చేస్తున్నామా? లేదా? అన్నది చాలా ముఖ్యం. పార్టీ వ్యవస్థీకృతంగా ముందుకు సాగితేనే అది మంచి ఫలితాలను ఇస్తుంది. అప్పుడే మనం రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ఎఫెక్టివ్‌గా ఉంటాం.

మిగతా 2లో

## టీడీపీ కార్యాలయం పై దాడి కేసు.. విచారణకు హాజరైన సజ్జల

**-2021లో టీడీపీ కార్యాలయంపై దాడి**
**-సజ్జలకు నోటీసులు జారీ చేసిన పోలీసులు**



ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:- టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో వైసీపీ కీలక నేత, ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని మంగళగిరి రూరల్ పోలీసులు నేడు విచారించారు. ఈ కేసులో సజ్జలకు పోలీసులు నిన్న నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దాంతో సజ్జల మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు.

మిగతా 2లో




## పాత సిక్స్ పోయి ..కొత్తగా సిక్స్ పాలసీలు వచ్చాయి

## సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి?

-కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి వస్తే మంచిదే
-రూ. 30 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకు వస్తామని, 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపారు
-ఇవ్వన్నీ అమలుచేసే చిత్త శుద్ధి బాబుకు ఉందా?
-చంద్రబాబును నిలదీసిన షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- మంత్రి మండలి భేటీలో సూపర్ సిక్స్ లో కనీసం ఒక్క సిక్స్ అయినా అమలు చేస్తారు అనుకున్నాం,మహిళలకు శుభవార్త చెప్తారు అని అనుకున్నాం, ఉచిత సిలిండర్లు, ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం రెండు లో బడ్జెట్ స్కీమ్ లే .. కానీ బాబు సూపర్ సిక్స్ లు గాలికి కొట్టుకు పోయాయని పీసీసీ చీఫ్ షర్మిలా తీవ్రంగా విమర్శించారు.విజయవాడ ఆంధ్ర రత్న భవన్ లో గురువారం విలేఖరుల సమావేశంలో ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోశారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడు తూ, పాత సిక్స్ పోయి కొత్తగా సిక్స్ పాలసీలు వచ్చాయ న్నారు. కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి వస్తే మంచిదేనని, పెట్టుబడులు రావాలి, ఉద్యోగాలు రావాలి, రూ. 30 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకు వస్తామన్నారని, 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపా రని, కానీ , కానీ ఇవ్వన్నీ అమలు చేసే చిత్త శుద్ధి బాబుకు ఉందా?

మిగతా 2లో

## నేను ఆరాధించే గొప్ప నాయకుడు ఎంజీఆర్

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- అన్నాడీఎంకే 53వ వార్షికోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆ పార్టీ నాయకత్వానికి, సభ్యులకు, ఎంజీఆర్ అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా పార్టీ వ్యవస్థాపకులు, ప్రముఖ నటు డు ఎంజీఆర్‌పై జనసేని మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యం లో పవన్ ప్రత్యేకంగా చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాల వైరల్ అవుతోంది."ఏఐఏడీఎంకే పార్టీ నాయకత్వానికి, సభ్యులకు, మద్దతుదారులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. అక్టోబరు 17, 1972న 'పురట్చి తలైవర్' తిరు ఎంజీ రామచంద్రన్ ద్వారా పార్టీ స్థాపించబడింది. తమిళనాడులో అన్నాడీఎంకే శరవేగంగా బలీయమైన రాజకీయ శక్తిగా అవతరించింది. నేను అత్యంత గౌరవంగా భావించే నాయకుడు ఎంజీఆర్. పేదల అభ్యున్నతికి కట్టుబడి, ఎవరూ ఆకలితో ఉండకూడదని, ప్రతి వ్యక్తికి గౌరవంగా జీవించే హక్కు ఉందని భరోసా ఇచ్చిన మహానీయుడు. ఎంజీఆర్‌ను అందరిలో ప్రత్యేకంగా ఉంచేది ఆయన దూరదృష్టిగల పాలనే. అభివృద్ధితో సంక్షేమాన్ని సమతుల్యం చేయాలనే అతని నమ్మకం తమిళనాడును దేశంలోని అత్యంత సంపన్న రాష్ట్రాలలో ఒకటిగా మార్చింది. ఎంజీఆర్ నాయకత్వ ప్రధాన లక్షణం కేవలం తక్షణ అవసరాలను తీర్చడం మాత్రమే కాదు, స్థిరమైన పురోగతికి బలమైన పునాది వేయడం. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి రెండింటికీ ఆయన నిబద్ధత శాశ్వత వారసత్వంగా మిగిలిపోయింది. ఇది వ్యక్తిగ తంగా నాకు స్ఫూర్తినిస్తూనే ఉంది. అసాధారణమైన నాయక త్వంతో ఎంజీఆర్ దార్శనికతను ముందుకు తీసుకెళ్లిన 'పురట్చి తలైవి' జయలలిత

మిగతా 2లో

## నటి జెత్వాని కేసు.. వైసీపీ నేత విద్యాసాగర్ రిమాండ్ పొడగింపు..!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ముంబయి నటి కాదంబరి జెత్వానీ కేసులో నిందితుడు వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ రిమాడ్ పొడగించారు. విజయవాడ నాలుగో ఏసీఎంఎం కోర్టు ఈనెల 29 వరకు రిమాండ్ ను పొడిగించింది. ఈ కేసులో ఆయన ఏ1గా చేర్చారు. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీ గా ఉన్నా రు. ఆంధ్రప్రదేశ్ లో సంచలనంగా మారిన ముంబయి నటి జెత్వానీ ని వేధించిన కేసులో వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ అరెస్టయ్యారు.



## వైసీపీలో చేరిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ముదునూరి మురళీకృష్ణంరాజు

2లో

## డీవోపీటీ ఆదేశాలతో ఏపీలో రిపోర్టు చేసిన నలుగురు ఐఏఎస్ అధికారులు

సీఎస్ కు రిపోర్టు చేసిన రొనాల్డ్ రాస్, ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్



## నేను ఆరాధించే గొప్ప నాయకుడు ఎంజీఆర్

మొదటిపేజీ తరువాయి

ఈ వారసత్వాన్ని మరింత సుస్థిరం చేశారు. ఆమె పరిపాలన ఎంజీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా ప్రజలలో 'అమ్మ'గా శాశ్వతమైన గౌరవాన్ని పొందింది. పొరుగు రాష్ట్రాలతో సామరస్యపూర్వక సంబంధాలను పెంపొందించడంలో ఆమె చేసిన కృషి అభినందనీయం. తెలుగు భాష పట్ల ఆమెకున్న గౌరవం ప్రశంసనీయం. తమిళనాడు ముఖ్యమంత్రిగా పురట్చి తలైవి సెల్వి జయలలిత మరణ సమయంలో, ఆ తర్వాత ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపించిన వారు ఆమె అడుగుజాడల్లో నిజాయితీగా నడుస్తున్నారు. జనసేన పార్టీ తరపున ఈ ముఖ్యమైన సందర్భంగా అన్నాడీఎంకేకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. తమిళనాడు ప్రజలకు సేవ చేయడం, ఎంజీఆర్ ఆశయాలను నెరవేర్చడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, రాష్ట్రాన్ని అభివృద్ధి, శ్రేయస్సు ఉన్నత శిఖరాల వైపు నడిపించడం వంటి వారసత్వాన్ని పార్టీ కొనసాగించాలని నేను కోరుకుంటున్నాను. తమిళ భాష, సంస్కృతి పట్ల నాకు ప్రత్యేక గౌరవం ఉంది. తమిళుల అలుపెరగని పోరాట పటిమపై కూడా నాకు ఎప్పటినుంచో గౌరవం. ఈ సందర్భంగా తిరువళ్లువర్ ఆత్మ సిద్ధులు, సాధువులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని జనసేనాని తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

## టీడీపీ కార్యాలయం పై దాడి కేసు.. విచారణకు హాజరైన సజ్జల

మొదటిపేజీ తరువాయి

సజ్జలను ప్రశ్నించిన అనంతరం మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ, టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో సజ్జలను ప్రశ్నించామని వెల్లడించారు.ముందుగా సిద్ధం చేసుకున్న 38 ప్రశ్నలు అడిగామని తెలిపారు. సజ్జల తాము అడిగిన చాలా ప్రశ్నలకు గుర్తు లేదంటూ సమాధానమిచ్చారని సీఐ వివరించారు. గత ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి సలహాదారుగా ఉన్నారు... మా వద్ద ఉన్న ఆధారాలతో ఆయనను ప్రశ్నించాం అని వెల్లడించారు. ఫోన్ అడిగినా సజ్జల ఇవ్వలేదని తెలిపారు. మొత్తమ్మీద విచారణకు సజ్జల రామకృష్ణా రెడ్డి సహకరించలేదని సీఐ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు వ్యతిరేక ధోరణిలో సమాధానాలు ఇచ్చారని పేర్కొన్నారు. టీడీపీ ఆఫీసుపై దాడి జరిగిన రోజున తాను అక్కడ లేనని బదులిచ్చారని సీఐ వెల్లడించారు. ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఉన్నట్టు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. మూడు నెలలుగా ఈ కేసును దర్యాప్తు చేస్తున్నామని, దర్యాప్తు దాదాపు చివరి దశకు వచ్చిందని అన్నారు. చాలామంది నిందితులు కోర్టుల ద్వారా రక్షణ పొందారని, దాంతో కేసు విచారణ వేగంగా జరగడంలేదని వివరించారు. నిందితులను అరెస్ట్ చేస్తే విచారణ త్వరగా పూర్తవుతుందని సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీఐడీకి అప్పగించిందని, అధికారిక ఉత్తర్వులు రాగానే కేసు దర్యాప్తు ఫైళ్లను సీఐడీకి అప్పగిస్తామని వెల్లడించారు.

## వైసీపీలో చేరిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ముదునూరి మురళీకృష్ణంరాజు

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో టీడీపీకి భారీషాక్ తగిలింది. అధికార తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముదునూరి మురళీకృష్ణంరాజు ఆ పార్టీని వీడి వైయస్ఆర్‌సీపీ గూటికి చేరారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు వైయస్ఆర్‌సీపీలో చేరారు. ఆయనకు వైయస్ జగన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మురళీకృష్ణంరాజు అమలాపురం నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడిగా కూడా ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, పిల్లి సుభాష్‌చంద్రబోస్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండండి.. అధికారులతో చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రవాహాలు, నీటి నిర్వహణ చర్యలను ఇరిగేషన్ అధికారులు వివరిం చారు. ఈ రోజు కూడా భారీ వర్షాలు ఉంటా యనే హెచ్చరిక నేపథ్యంలో పూర్తి అప్రమ త్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు కలెక్ట ర్లు, అధికారులకు సూచించారు. కాగా నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. వరికుంటపాడు మం డలం, కనియంపాడులో పిల్లాపేరు వాగు పొంగి ప్రవహిస్తోంది. కొండాపురం మండ లం, సత్యవోలు అగ్రారం మిడత వాగులో భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, రెవెన్యూ, పోలీసు అధికారులతో దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వ హించారు. వర్షాల నేపథ్యంలో తీసుకుం టున్న చర్యలపై కలెక్టర్‌తో మంత్రి చర్చిం చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుం డా ముందస్తు చర్యలు చేపట్టాల ని రెవెన్యూ, పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు. తుపాను ప్రభావం వల్ల ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు.

# దేశంలోనే బలమైన పార్టీగా ఎదగాలి

మొదటిపేజీ తరువాయి

జమిలి అంటున్నారు.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆర్గనైజ్‌గా ఉంటే మన సన్నద్ధంగా ఉంటాం. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లాల వరకూ కమిటీలు ఎలా ఉన్నాయి? అన్నదానిపై పరిశీలన, అవగాహన పెంచుకోవాలి. ప్రతీ ఒక్కరూ తమ పాత్రలను నిర్వర్తించాలి. మరో ఆరు నెలల్లో మళ్లీ సమావేశమయ్యే నాటికి గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు కావాలి. అనుబంధ విభాగాలకు గ్రామస్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు కావాలి. బూత్ కమిటీలు కూడా ఏర్పాటు కావాలి. కమిటీలు ఏర్పాటు అన్నది కాగితాలకే పరిమితం కాకూడదు. దానివల్ల పార్టీకి ఎలాంటి లాభం ఉండదు. కమిటీల ఏర్పాటుపై పర్యవేక్షణ, పరిశీలన ఉండాలి. ఇలా చేయగలిగితే.. దేశంలోకెల్లా నంబర్ వన్ పార్టీగా మనం ఎదుగుతాం.గ్రామస్థాయి నుంచి మనకు కమిటీలు, నాయకత్వం లేక కాదు. కాకపోతే వీటిని నిర్మాణాత్మక వ్యవస్థల్లోకి తీసుకురావాలి. గ్రామస్థాయిలో కూడా నిర్మాణాత్మకంగా ఉండాలి. అప్పుడు మనం ఇచ్చిన పిలుపునకు ఉద్ధృతమైన స్పందన వస్తుంది. మనం ఇంట్లో కూర్చుంటే.. ఏమీ జరగదు. మనం చొరవ తీసుకుని అంశాలపై స్పందించాలి. గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో, నియోజకవర్గాల స్థాయిలో, జిల్లాల స్థాయిలో ప్రజా సంబంధిత అంశాలపై స్పందించాలి. అన్యాయాలపై మాట్లాడాలి. బాధితులకు అండగా నిలవాలి. ఇంత దారుణమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూసి ఉండం. నాలుగు నెలల్లోనే ఈ ప్రభుత్వం వద్దు బాబు అని ప్రజలు చెప్పే పరిస్థితి నెలకొంది. నేనెప్పుడూ ఇలాంటి ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదు. ప్రభుత్వం ఎలా విఫలమైందో నాకన్నా.. నాయకులుగా మీరే చెప్తారు. ఇప్పటికీ మనం ప్రతి ఇంటికీ సగర్వంగా వెళ్లగలం. ఎన్నికల మేనిఫెస్టోకు అర్థం తీసుకువచ్చిన పార్టీ మనది. బడ్జెట్‌తోపాటే మనం పథకాలు అమలు చేసే తేదీలతో సంక్షేమ క్యాలెండర్ రిలీజ్ చేసేవాళ్లం. ఇంతకుముందెన్నడూ ఇలా జరగలేదు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక బడ్జెట్‌ను కూడా ప్రవేశపెట్టలేకపోతున్నారు. ఎన్నికలప్పుడు ప్రచారంలో వారిలా మనం అబద్ధాలు చెప్పలేకపోయాం. ప్రతిపక్షంలో కూర్చోవడానికైనా మనం వెనకాడం కాని, అబద్ధాలు చెప్పలేం. నేను ఈ మాటలు చెప్తే ఎవ్వరికీ నచ్చకపోవచ్చు. విలువలు, విశ్వసనీయ అనే పదాలకు అర్థం ఉండాలి.అధికారం ఉండొచ్చు.. పోవచ్చు. కానీ, మళ్లీ మనల్ని అధికారంలోకి తీసుకువచ్చేది మన విశ్వసనీయత, విలువలే. అవి లేనప్పుడు రాజకీయాలకు అర్థం లేదు. ప్రజలు మనం చేసిన మంచి పనుల గురించి ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. చెప్పినవన్నీ వైయస్ జగన్ చేశాడని ప్రతి ఇంట్లోనూ చర్చ జరుగుతోంది. ప్రజల్లోకి మనం ధైర్యంగా వెళ్లగలుగుతాం. టీడీపీ కూటమి కార్యకర్తలు ధైర్యంగా వెళ్లగలుగుతారా?. టీడీపీ వాళ్లు ప్రజల ఇళ్లకు పోయే పరిస్థితులు లేవు. ప్రతీ కుటుంబానికి మంచి చేసే కార్యక్రమాలు మనం చేశాం. కానీ, చంద్రబాబు అబద్ధాలకు రెక్కలు కట్టారు. ప్రతీ ఇంటికీ మన నాయకులు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేశారు. మనం అమలు చేసిన హామీలే మనకు శ్రీరామ రక్ష. ఇలాంటి పరిస్థితుల్లో మనం ప్రిపేర్‌గా ఉండాల్సిన సమయం వచ్చింది.ఆరోగ్య శ్రీ పూర్తిగా నీరుగారిపోయింది, ఆరోగ్య ఆసరా లేదు. ఆస్పత్రులు నిర్వీర్యం అయిపోయాయి. మూడు త్రైమాసికాలు వచ్చినా.. విద్యా దీవెన, వసతి దీవెన లేదు. ఇంగ్లీష్ మీడియం లేదు, సీబీఎస్ఈ లేదు, టోఫెల్ క్లాసులు లేవు. గోరుముద్ద కూడా పాడైపోయింది. అన్ని రంగాలూ దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయి. ఉచిత ఇన్సూరెన్స్ గాలికి ఎగిరిపోయింది. ఆర్బీకేలు పూర్తిగా నిర్వీర్యం అయిపో యాయి. పంటలకు ఎంఎస్‌పీలు రాని పరిస్థితి నెలకొంది. ఇంటివద్దకు సేవలు నిలిచిపోయాయి. ఏం కావాలన్నా మళ్లీ జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాలి. లక్షన్నర పెన్షన్లు ఇప్పటికే తొలగించారు. లా అండ్ ఆర్డర్ ఘోరంగా ఉంది. దిశ యాప్ కూడా ఏమైందో తెలియదు. దారుణంగా అత్యాచారాలు జరుగుతున్నాయి. పోలీసులు దొంగ కేసులకు పరిమితం అయ్యారు. డ్యూటీ మరిచిపోయి మూడు సింహాలకు సెల్యూట్ కాకుండా, రాజకీయనాయకులకు మడుగులొత్తుతున్నారు. ఎక్కడ చూసినా స్కాంలే కనిపిస్తున్నాయి.ఇసుక టెండర్లకు రెండు రోజులే గడువు. కనీసం టెండర్లు పిలుస్తున్నారన్న విషయం ఎవ్వరికీ తెలియదు. టెండర్లు వేయడానికి ఎవ్వరూ కూడా పోని పరిస్థితి ఉంది. ఇసుక రేటు మన హయాంకన్నా డబుల్ రేటు, ట్రిపుల్ రేటు. మన హయాంలో ప్రజలకు రీజనబుల్ రేట్లకు ఇసుక వచ్చేది.

అక్రమాలకు పాల్పడితే కేసులు పెట్టేవాళ్లం. అంత పకడ్బందీగా మనం అమలు చేశాం. ఇప్పుడు ఇసుక దోచుకోవడానికి పాలసీని మార్చారు. స్టాక్ యార్డులు, రీచ్‌లు అధికారంలోకి వచ్చిన కొన్ని రోజులకే ఖాళీ చేసేశారు.లిక్కర్ గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు. మన హయాంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో దుకాణాలు నడిపాం. ఉన్న షాపులు తగ్గించి, పర్మిట్ రూమ్స్ పెట్టి, టైమింగ్స్ తేసేసి, బెల్టుషాపులు లేకుండా చూసి, వాల్యూమ్స్ తగ్గించి ప్రజలకు మంచి చేసేలా చూశాం. ఎమ్మెల్యేలు కమీషన్ల కోసం భయభ్రాంతులకు గురిచేయడం, కిడ్నాపులు చేయడం చేస్తున్నారు. లిక్కర్ పాలసీలో దురుద్దేశాలు లేకపోతే ఎమ్మెల్యేలు ఎందుకు పోటీపడుతున్నారు. లిక్కర్ రేట్లు తగ్గిస్తామన్నారు, ఇప్పుడు రేట్లు అలానే ఉన్నాయి. పర్మిట్ రూమ్స్ తీసుకువస్తున్నారు. బెల్టు షాపులు పెడుతున్నారు. ప్రభుత్వానికి ఆదాయం తగ్గింది. వీరికి, వీళ్ల మనుషులకూ ఇస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో 10 పేకాట క్లబ్బులు నడుస్తున్నాయి. ఎవరు ఏం చేయాల న్నా ఎమ్మెల్యేలకు కప్పం కట్టాల్సిందే. డబ్బు ఇవ్వకపోతే వ్యాపారమే లేదు. పోలీసుల సహాయంతో బెదిరిస్తున్నారు. నాలుగు నెలల్లో ఇంతటి అధ్వాన్నమైన పాలన ఎప్పుడూ చూసి ఉండం. ఇలాంటి సమయంలో మనం చేసిన మంచి పనులను ప్రజలు గుర్తిస్తారు.ఇప్పుడున్నది సోషల్ మీడియా కాలం. ఇవాళ మనం యుద్ధం చేసేది చంద్రబాబుతోనే కాదు, చెడిపోయిన వ్యవస్థలతో యుద్ధం చేస్తున్నాం. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5లతో, టీడీపీ తప్పుడు సోషల్ మీడియాలతో యుద్ధం చేస్తున్నాం. అబద్ధాలను సృష్టించి ప్రచారం చేస్తున్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. మనం అంతకన్నా బలంగా తయారు కావాలి. పార్టీ కమిటీలన్నీ కూడా సోషల్ మీడియాకు అనుబంధం కావాలి.

సామాజిక మాధ్య మాల్లో చురుగ్గా ఉండాలి. మీ పేజీలను మీరే నడపాలి. అన్యాయాలను మనం ఎండగట్టాలి. పార్టీ సందేశాలు కూడా గ్రామస్థాయికి వెళ్లాలి. ఇదంతా సోషల్ మీడియా ద్వారా జరగాలి. వచ్చే రోజుల్లో దీనిపై బాగా దృష్టిపెట్టాలి. దేశంలో అత్యంత బలమైన పార్టీగా వైయస్ఆర్‌సీపీ తయారు చేయాలి.జిల్లా అధ్యక్షులు, కమిటీల్లోని వారు మీ పనితీరు ఆధారంగా మీ ప్రమోషన్లు ఉంటాయి. మీరు ప్రూవ్ చేసుకోండి.. తప్పకుండా ప్రాధాన్యత, అవకాశాలు కల్పిస్తాం. మీకు ప్రమోషన్ ఇచ్చే బాధ్యత మాది. మీలో ఎక్కువ మంది మనం అధికారంలోకి రాగానే మంత్రివర్గంలో ఉండాలని ఆశిస్తున్నాం. జిల్లా అధ్యక్షులకు ఇదొక సువర్ణావకాశం. మీ కష్టానికి ప్రతిఫలం తప్పకుండా లభిస్తుంది. మీ వైయస్ జగన్ మీ కష్టాలకు తప్పకుండా ప్రాధాన్యత ఇస్తాడు. అనుబంధ సంఘాల అధ్యక్షులకూ మంచి అవకాశాలు వస్తాయి. మీ పనితీరుపై పరిశీలన, మానిటరింగ్ ఉంటుంది. నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జుల పనితీరుపైనా మదింపు ఉంటుంది. రిపోర్టుల ప్రకారం నిర్ణయాలు కూడా ఉంటాయి. బాగా పనిచేసే వారికీ రేటింగ్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి?

మొదటిపేజీ తరువాయి

అని షర్మిల ప్రశ్నించారు. అన్నారు . – 2014 లో పెద్ద పెద్ద పథకాలు అన్నారు, – అమరావతిని సింగపూర్ చేస్తామన్నారు, త్రీడీ గ్రాఫిక్స్ చూపించారని, – అప్పుడు చెప్పిన వాటికి, ఇప్పుడు చెప్పిన వాటికి ఏమాత్రం తేడా లేదని, పాత సినిమా కి కొత్త టైటిల్ పెట్టారని షర్మిల విమర్శించారు. – బాబు చెప్తుంటే ఈ కథ ఎక్కడో విన్నట్లుగా ఉందని, పాత గిఫ్ట్ కొత్త బాక్స్ లో ఇస్తున్నారని, ఇవి అమలు అవుతాయా లేదా అనే అనుమానాలు పెరుగుతున్నాయన్నారు. ఒక విషయంలో బాబును స్వాగతిస్తున్నామని, జాబ్ ఫస్ట్ అనే నినాదం మంచిదే, రాష్ట్రంలో నిరుద్యోగం తారా స్థాయిలో ఉంది, – ఉద్యోగాలు లేక వలసలు పోతున్నారు, – గత 10 ఏళ్లుగా పరిశ్రమలు లేక యువకులు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, ఈ లెక్కన బాబు చెప్పినట్లు ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు ఇస్తే...5 ఏళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తారు, ఏడాదికి 4 లక్షల ఉద్యోగాల కల్పన జరిగితే మిగతా వాళ్ల సంగతి ఏంటి ? – ఉద్యోగాలు అని గతంలో మోడీ ప్రభుత్వం కూడా మోసం చేసిందన్నారు. 20 కోట్ల ఉద్యోగాలలో మనకు ఎన్ని వచ్చాయని షర్మిల ప్రశ్నిం చారు. – ఒక్క ఉద్యోగం ఇవ్వని మోడీ కి ఎందు కు బాబు మద్దతు ఇస్తున్నారు ? – రాష్ట్రంలో మీరు ఇచ్చే 20 లక్షలకు తోడు మరో 30 లక్షల ఉద్యోగాలు మోడీ ఇవ్వాలని, – బాబు కేంద్రాన్ని బాబు డిమాండ్ చేయాలన్నారు. – మోడీ, బాబు ఇద్దరు కలిసి కూర్చొని ఉద్యోగాల కల్పన పై వైట్ పేపర్ రిలీజ్ చేయాలని షర్మిల డిమాండు చేశారు .

రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల పరిధిలో దాదాపు 3 లక్షల ఉద్యో గాలు ఖాళీగా ఉన్నాయని, – ప్రభుత్వ ఉద్యో గాల భర్తీ ఎప్పుడు చేస్తారో శ్వేత పత్రం విడు దల చేయాలన్నారు. గత 10 ఏళ్లుగా ప్రభు త్వ ఉద్యోగాలు భర్తీ కావడం లేదు, – మొ త్తం ఎన్ని ఖాళీలు ఉన్నాయి తేల్చాలని, – జాబ్ క్యాలెండర్ ప్రకారం అన్ని పోస్టులు భర్తీ చేయాలని షర్మిల డిమాండు చేశారు.మోడీకి ఇచ్చిన మాట లోకేష్ నిలబెట్టుకున్నారట, – 21 మంది ఎంపీలు ఇస్తామని చెప్పి మరీ ఇచ్చారట, అయ్య లోకేష్... మీరు ఇచ్చిన మాట సరే...మోడీ ఇచ్చిన మాట ఏంటి ? – రాష్ట్రంలోని 25 ఎంపీలు అందరు మోడీకి ఊడిగం చేస్తూనే ఉన్నారు. – ఆంధ్ర ప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఇస్తామని తిరుపతి లో నిలబడి మోడీ చెప్పారుఆయన ఇచ్చిన మాట ఎక్కడ పోయింది, అని షర్మిల ప్రశ్నించారు. – హోదా వచ్చి ఉంటే... పరిశ్రమల కోసం ఎక్కడికి పోవాల్సిన అవసరం లేదు పోటీ పడి మరీ పరిశ్రమలు వస్తాయన్నారు. – ప్రత్యేక హోదా ఉన్న ఉత్తరాఖండ్ లో 2 వేల పరిశ్రమలు వచ్చాయి, – హిమాచల్ ప్రదేశ్ లో దాదాపు 10 వేల పరిశ్రమలు వచ్చాయి, – మరి హోదా మీద మోడీ ఇచ్చిన మాట ఎక్కడ పోయిందన్నారు.

ఇక – పోలవరం నాది భాధ్యత అని మోడీ అన్నారు, అమరావతి రాజధానిని న్యూ ఢిల్లీ మించిన రాజధాని అన్నారు, – మట్టి కొట్టి పోయారు, తప్పితే ఒక్క రూపాయి ఇవ్వలేదని షర్మిల విమర్శించారు. – వెనుక బడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అన్నారు, ఇవ్వలేదని, విశాఖ స్టీల్ కి ఒక్క క్యాపిటల్ మైన్ ఇస్తే మోడీకి జరిగే నష్టం ఏముంది ? – మోడీని నిలబెట్టి లోకేష్ అడగాలి అని షర్మిల డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పాలసీలు సరే...సూపర్ సిక్స్ పతకాలు ఎక్కడ పోయాయి నిరుద్యోగ భృతి ఉన్నట్లా ? లేనట్లా ? – 2014 లోనే మీరు 2 వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం అన్నారు, – ఇప్పుడు 3 వేలు అంటున్నారు. ఇంత వరకు భృతి పై జాడ లేదు, – తల్లికి వందనం నిధుల కోసం పిల్లలు ఎదురు చూస్తున్నారు. – మహాలక్ష్మి పథకం కింద 15 వందలు ఇస్తాం అన్నారు... ఏమయ్యింది ? – ఉచిత సిలిండర్ల కు దసరా అన్నాడు...దీపావళి అన్నారు...

రేపు సంక్రాంతి అంటారేమో.. అని షర్మిల ఎద్దేవ చేశారు.ఏడాదికి 2 వేల నుంచి 4 వేల కోట్లకు ఖర్చు అయ్యే పథకానికి నిధులు లేవా ? – ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏమయ్యింది ? అని ప్రశ్నిం చారు. – హర్యానా ఎన్నికలతో ఏపీ నీ జగన్ ఎలా పోలుస్తారు ?, జగన్ కు తెలి య దు ఏమో... - ఇక్కడ ప్రజల నాడికి అను కూ లంగా ఫలితాలు వచ్చాయి, – హర్యానా లో ప్రజల నాడికి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది . – ఏపిలో ఫలితాలు అనుకున్నట్లే వచ్చాయి, – జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీదరించుకున్నారు అని షర్మిల అన్నారు. ఇక – లిక్కర్ విషయంలో జగన్ కి, బాబు కి పెద్ద తేడా లేదన్నారు. – జగన్ హయంలో లిక్కర్ మాఫీయాకు తాడేపల్లి ప్యాలెస్ కి లింక్ ఉందని, – బాబు హయంలో నియోజక వర్గం లోని తమ్ముళ్ళ చేతుల్లో మాఫీయా చేరిందని, లిక్కర్ విషయంలో – ఇద్దరు దొందు దొందే అని షర్మిల ఆరోపించారు.

# ఈ ఏడాది ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్

**మధ్యప్రదేశ్ అందాల భామను వరించిన మిస్ ఇండియా టైటిల్**
**మొదటి, రెండవ రన్న రప్‌లుగా రేఖా పాండే, ఆయుశీ దోలకియా**
**సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేసిన నిఖిత పోర్వాల్**

ముంబయి:మధ్యప్రదేశ్ లోని ఉజ్జయినికి చెందిన నిఖిత పోర్వాల్ ఈ ఏడాది ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకున్నారు. ముంబయిలోని ఫేమస్ స్టూడియోస్‌లో జరిగిన ఈవెంట్‌లో నిఖిత విజయం సాధించారు. గతేడాది మిస్ ఇండియాగా నిలిచిన నందిని గుప్తా విజేత నిఖిత పోర్వాల్ కు కిరీటాన్ని అలంకరించారు. నిఖిత మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇక తాజాగా జరిగిన ఈవెంట్‌లో రేఖా పాండే, ఆయుశీ దోలకియా మొదటి, రెండవ రన్నరప్‌లుగా నిలిచారు.ఈ 60వ ఫెమినా మిస్ ఇండియా పోటీల్లో 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన అందాల భామలు పోటీపడ్డారు. తుదిపోరులో అదరగొట్టిన నిఖిత పోర్వాల్ కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. విజేతగా నిలిచిన నిఖిత పోర్వాల్ సోషల్



మీడియా వేదికగా స్పందించారు. "ఈ ఆనందం మాటల్లో చెప్పలేను. నా తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసి గర్వంగా ఉంది. నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది. నేను సాధించాల్సింది ఇంకా చాలా ఉంది" అని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## డీవోపీటీ ఆదేశాలతో ఏపీలో రిపోర్టు చేసిన నలుగురు ఐఏఎస్ అధికారులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర విభజన సందర్భంగా ఏపీకి కేటాయించినప్పటికీ, తెలంగాణలోనే విధులు నిర్వర్తిస్తున్న ఐఏఎస్ అధికారులు... డీవోపీటీ ఆదేశాల నేపథ్యంలో ఎట్టకేలకు నేడు ఏపీలో రిపోర్టు చేశారు. ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి కాటా, రొనాల్డ్ రాస్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ ఏపీ సీఎస్ కు రిపోర్టు చేశారు. ఈ నలుగురు ఐఏఎస్ అధికారులు తెలంగాణలోనే కొనసాగేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. క్యాట్ ను ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. తెలంగాణ హైకోర్టులోనూ వారికి చుక్కెదురైంది. దాంతో డీవోపీటీ ఆదేశాలను పాటించక తప్పలేదు. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు నిన్న సాయంత్రం తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు.

## హరియాణా సీఎంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం

హరియాణా:హరియాణాలో వరుసగా మూడోసారి బీజేపీ ప్రభుత్వం కొలువుతీరింది. రాష్ట్ర ముఖ్య మంత్రిగా వరుసగా రెండోసారి నాయబ్ సింగ్ సైనీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. పంచకులలో రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు.నాయబ్ సింగ్ సైనీతో పాటు 13 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం సైనీ, మంత్రులుగా ప్రమాణ చేసిన వారితో కలిసి ప్రధాని మోదీ ఫొటో దిగారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు నాయబ్ సింగ్ సైనీ పంచకులలోని వాల్మీకి, మానస దేవీ ఆలయంలో పూజాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ నాయత్వంలో గత 10 ఏళ్లుగా బీజేపీ ప్రభుత్వం సమవర్ధవంతగా పని చేసిందన్నారు. మళ్లీ అదే ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో మేము ప్రధానితో కలిసి పని చేసి హరియాణాను ముందుకు తీసుకెళ్లేందుకు సిద్దంగా ఉన్నామని పేర్కొన్నారు.

## అమెరికాలో ఐటీ సినర్జీ సదస్సుకు హాజరుకానున్న మంత్రి నారా లోకేశ్

**అమెరికా పర్యటనకు వెళుతున్న మంత్రి లోకేశ్**
**ఈ నెల 25న శాన్ ఫ్రాన్సిస్కోలో ఐటీ సదస్సు**
**లోకేశ్ వెంట అమెరికా వెళుతున్న ఉన్నతాధికారుల బృందం**




ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటనకు వెళుతున్నారు. ఈ నెల 25న శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో జరిగే ఐటీ సినర్జీ కాన్ఫరెన్స్ కు లోకేశ్ హాజరుకానున్నారు. అమెరికా పర్యటనకు మంత్రి లోకేశ్ వెంట ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ కూడా వెళుతున్నారు. లోకేశ్ బృందం ఏపీకి తిరిగొచ్చే వరకు ఏపీఈడీబీ సీఈవోగా సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శికి బాధ్యతలు అప్పగించారు.

# మహర్షి వాల్మీకి ఘన నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో గురువారం ఉదయం మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వాల్మీకి రామాయణంగా పేరు గాంచిన వాల్మీకి మహర్షిని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం ఎంతైనా అవసరం ఉందని, ఈ తరం విద్యార్థిని, విద్యార్థులకు మరియు ప్రతి ఒక్కరికి నాటి మహర్షి వాల్మీకి లాంటి గొప్ప వ్యక్తులను వారు చేసిన పనులను తెలియజేయడం అవసరమని తెలియజేశారు.ఈ వేడుకలలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు, ఎస్ ఈ (ప్రాజెక్ట్స్) సత్యకుమారి, అకౌంట్స్ ఆఫీసర్ సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండకూడదు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: పారిశుధ్య నివారణలో ఎటువంటి లోపం ఉండకూడదని గురువారం ఉదయం పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. అజిత్ సింగ్ నగర్, బుడమేరు వంతెన, ఇందిరా నాయక్ నగర్ పరిసర ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బుడమేరు కెనాల్ బండ్ పరిశుభ్రపరిచి, బుడమేరు కాలువలో ఉన్న గుర్రపు డెక్కలను తీసి ప్రజలకు ఎటువంటి వ్యాధులు బారిన పడకుండా ఉండేందుకు డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సింగ్ నగర్ ఫ్లైఓవర్ లో ఉన్న మరమ్మతు పనులను త్వరతిగతిన పూర్తి చేసి, ఫ్లై ఓవర్ పైన ఎటువంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదుపరి ఇందిరా నాయక్ నగర్ పరిసర ప్రాంతాలు పర్యటించి, పారిశుధ్య నిర్వాహణ సరిగ్గా లేక గమనించి, అధికారులపై ఆగ్రహించారు. ఆ ప్రాంతంలో ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉండటం గమనించి, ఖాళీ స్థలాలలో వర్షపు నీరు నిలువ ఉన్నచో, ఆ నీటిని మిషన్లతో తీయించి, వ్యర్థాలను తొలగించి, వర్షపు నీరు నిలువ లేకుండా ఉండేటట్టు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న పారిశుధ్య నిర్వహణ సరిగ్గా జరగాలంటే ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటరీ శాఖల సిబ్బంది సమన్వయంతో పని పనిచేయాలని అలా ప్రతి డివిజన్లో సమన్వయంతో పని చేస్తే నగర పారిశుధ్య నిర్వహణ మెరుగుపరచవచ్చని అన్నారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, యస్ ఈ (వర్క్స్) పి సుబ్రహ్మణ్యం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి జీవితం గొప్ప స్ఫూర్తి పథం

### - జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: మహర్షి వాల్మీకి జీవితం.. ఆయన సమాజానికి అందించిన రామాయణ మహా కావ్యం గొప్ప స్ఫూర్తి పథమని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా పేర్కొన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి మహోత్సవం గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అధికారులతో కలిసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ వాల్మీకి.. మహామునిగా, కవిగా, మహర్షిగా తన జీవితాన్ని మలుచుకోవడమే కాకుండా ఆత్మీయమైన, అద్భుతమైన రామాయణ మహా కావ్యాన్ని ఈ సమాజానికి అందించడం ద్వారా గొప్ప సందేశాన్ని అందించారన్నారు. మనిషి సంకల్పిస్తే ఏదైనా సాధించగలమని వాల్మీకి జీవితం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. మహర్షి వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో పయనించాల్సిన అవశ్యకత ప్రస్తుత సమాజానికి ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఆర్వో వి.శ్రీనివాసరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు, పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఏ అజీజ్, డీసీహెచ్ఎస్ డా. బీసీకే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తాం..

### మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించిన జెసి పి. ధాత్రిరెడ్డి.

ప్రజాభూమి, బుట్టాయగూడెం

గిరిజనులు తయారు చేసే వివిధ ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించి, మెరుగైన ధర కల్పిస్తామని జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పివో పి. ధాత్రిరెడ్డి తెలిపారు. జెసి ధాత్రి రెడ్డి, ఐటీడీఏ అధికారులతో కలిసి గురువారం కన్నాపురంలో గెడ్డపల్లికి చెందిన గిరిజనులచే ఏర్పాటు చేసిన, ప్రకృతి వన్ ధన్ వికాస్ కేంద్రాన్ని సందర్శించారు. కె.ఆర్.పురం ఐటిడిఏ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి జెసి పి. ధాత్రిరెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఐటీడీఏ మీటింగ్ హాల్ లో డివిజినల్ అధికారులతో వన్ ధన్ వికాస కేంద్రాల (విడివికె), గిరిజన సంఘాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి ఉద్దేశించిన పి.ఎం. జన్ మాన్, ఇంజనీరింగ్ పనులు, గిరిజన సంక్షేమ విద్య పై సమీక్షా సమావేశం నిర్వహించారు. పి.ఎం. జన్ మాన్ పథకంలో భాగంగా అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించి, అన్ని పి.వి.టి.జి గ్రామాలలో నూరుశాతం లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఐటిడిఏ ఎపివో పి.వి.ఎస్ నాయుడు, వెలుగు ఎపిడి, ఏజెన్సీ మండలాల ఎపిఎం లు పాల్గొన్నారు.





# కొడాలి అండ.. కులాన్ని మార్చేసి పదివి కొట్టేసిన వైసీపీ కేటుగాళ్లు

**-సైనిక వెల్ఫేర్ డైరెక్టర్ వెంకటరెడ్డి వేషాలు**
**-అఫిక్స్ కోలో మెజార్టీ సభ్యులు వైసీపీ సానుకూలపరులు ఉండేలా కుటిల యత్నం**
**-వైసీపీ నేతలకు కొమ్ముకాస్తున్న పోలీసులపై ఫిర్యాదులు**
**-అక్రమకేసులు పెట్టి వేధిస్తున్నారంటూ బాధితులు హోంమంత్రికి విన్నపం**
**- హోంమంత్రి సీరియస్.. ప్రజలను ఇబ్బంది పెడుతున్న పోలీసులను సస్పెండ్ చేయాలని ఆదేశం**

ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి: డోన్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ బాషా తమపై అక్రమ కేసులు పెట్టి.. ఇబ్బంది పెడుతున్నాడని.. డోన్ మండల తెలుదేశం పార్టీ కన్వీనర్ సలింద్ర శ్రీనివాసులను దారుణంగా కొట్టారని.. తీవ్రమైన గాయాలతో శ్రీనివాసులు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడని.. ఇంతియాజ్ బాషా విధుల దుర్వినియోగంపై అధికారులు తక్షణమే స్పందించకుంటే తాము దర్నాకు దిగుతామని.. నంద్యాల జిల్లా డోన్ కు చెందిన అడ్వకేట్ లక్ష్మిశెట్టి కృష్ణప్రసాద్ నేడు మంగళగిరి టీడీపీ కేంద్రకార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో హోంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేష్, తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబులకు వినతి ఇచ్చి అభ్యర్థించారు. వారి మొర విన్న హోంమంత్రి వెంటనే జిల్లా పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి విచారించి సర్కిల్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని అవసరమైతే ప్రజలను ఇబ్బంది పెడుతున్న పోలీసులను సస్పెండ్ చేయాలని ఆదేశించారు.

కోర్టును, అధికారులను తప్పుదోవ పట్టించి కొడాలి అండతో తప్పుడు కుల పత్రాలు సృష్టించి పదవి పొందిన తమిరిశ గ్రామ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా నందివాడ మండలం తమిరిశకు చెందిన అంబేద్కర్ నగర్ వాసులు హోంమంత్రికి వినతి ఇచ్చారు. విచారించి చర్యలు తీసుకుంటామని ఆమె వారికి హామీ ఇచ్చారు.

వైఎస్ భారతిరెడ్డి, వై. వి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీ శ్రీనివాసరెడ్డిలకు సొంత బంధువైన వి. వెంకటరెడ్డి అపెక్స్ కో లో సైనిక వెల్ఫేర్ డైరెక్టర్ గా ఉండి వైసీపీ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంల సహాయంతో సూరెడ్డి శివకుమార్, కటకం పూర్ణ చంద్రరావు మరికొందరు కలిసి రాష్ట్ర వ్యాప్తంగా



సైనిక సమావేశాలు నిర్వహిస్తూ.. ఆఫిక్సకోలో మెజారిటీ సభ్యులు వైసీపీకి చెందిన వారు ఉండేలా ప్రయత్నం చేస్తున్నారని సంఘ అధ్యక్షులు మోటూరి శంకరరావు గురువారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.

వైసీపీ కార్యకర్తలు తన ఇండిపై దాడి చేసి తనను, తన కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషిస్తూ.. భయభ్రాంతులకు గురిచేసినా పోలీసులు పట్టించుకోకపోగా.. తిరిగి తమపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి వేధిస్తున్నారని.. ఆ పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని అల్లూరి జిల్లా కూనవరం మండలం పోలిపాక గ్రామానికి చెందిన షేక్ రసూల్ నేడు హోంమంత్రికి విజ్ఞప్తి చేశాడు.

తన నుండి ఎప్పుడో విడిపోయిన తన భార్య పిల్లలు.. తన ఆస్తికోసం తాను చనిపోయినట్లు రిజిస్ట్రర్ కార్యాలయంలో తప్పుడు సమాచారం ఇచ్చి తన భూమిని ఇతరులకు అమ్మేశారని.. తన భూమి తనకు ఇప్పించి న్యాయం చేయాలని కృష్ణా జిల్లా కంపాడుకు చెందిన వెంకటరెడ్డి నేడు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశాడు.

తన భర్తకు లివర్ ఆపరేషన్ కు డబ్బులు ఇప్పిస్తామని చెప్పి తనకు తన కూతురుకు తెలియకుండా తన భర్త పేరుమీద ఉన్న ఆస్తులను రాయించుకుని పొలాన్ని అమ్మేసి డబ్బులు ఇవ్వకుండా తన ఆడపడుచు పి.నాగిని తన అత్త గొల్లమూడి శివకుమారీలు మోసం చేశారని.. దాంతో తన భర్త చనిపోయాడని. తనకు న్యాయం చేయాలని తన ఆస్తులు తనకు ఇప్పించాలని గుంటూరు జిల్లా పలకలూరుకు చెందిన గొల్లమూడి స్వర్ణలత వేడుకుంది. తీసుకున్న బంగారంకు ఇవ్వాల్సిన డబ్బులు అడుగుతుంటే తనపై రేప్ కేస్ పెట్టి చంపిస్తానని ఎం. శిల్ప అనే మహిళ బెదిరిస్తుందని.. తనకు గుంటూరు పోలీసులు, నాయకులు తెలుసని డబ్బులు అడిగితే ప్రాణాలు ఉండవని భయపెడుతుందని ఆమెపై చర్యలు తీసుకుని తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని విజయవాడకు చెందిన కె. రాజేష్ అనే వ్యక్తి నేతల ముందు వాపోయాడు.

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం సునిపెంట గ్రామానికి చెందిన వినుకొండ యేసు విజ్ఞప్తి చేస్తూ.. తమ కుమారున్ని చంపి కర్నూలు రైల్వే ట్రాక్ పై వేశారని.. అనుమానంగా ఉన్న వ్యక్తులపై ఫిర్యాదు చేస్తే.. స్థానికంగా ఉన్న వైసీపీ నేతలు దాన్ని విచారణకు రాకుండా అడ్డుకుంటున్నారని.. తమ కుమారుడి హత్యపై విచారించి తమకు తగు న్యాయం చేయాలని యేసు నేతలకు విజ్ఞప్తి చేశాడు.

బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో ఉన్నతమ భూమిని తమకు సర్వే చేయించి ఇవ్వమంటే స్థానిక సర్వేయర్, అధికారులు పట్టించుకోవడంలేదని. తమ పక్కన ఉన్న పెద్ద రైతుకు అధికారులు బయపడి సర్వే చేయకుండా అగిపోతున్నారని.. దయచేసి తమ భూమిని తమకు సర్వేచేసి ఇప్పించవలసిందిగా నందివాడ మండలం వెన్నపూడి గ్రామానికి చెందిన పొట్లూరి వెంకటసత్యనారాయణ విజ్ఞప్తి చేశాడు.

కావలి నియోజకవర్గం బాగోలు మండలం నాగులవరం గ్రామానికి చెందిన కంచర్ల వెంకటేశ్వర్లు వేడుకుంటూ.. తమ భూమి 0.70 లను కంచర్ల సుబ్బారావు, కంచర్ల శేషగిరిలు ఆక్రమించారని.. వారి నుండి భూమిని విడిపించి ఆదుకోవాలని వేడుకున్నాడు.

ప్రకాశం జిల్లా పామర్రు మండలం దొడ్డా వెంకటపల్లి గ్రామానికి చెందిన ఉడుముల మహేష్ రెడ్డి విన్నవించుకొంటూ.. తమను ఇనపరాడ్లు, కర్రలతో కొట్టి చంపాలని చూసిన దోసులను కఠిన చర్యలు తీసుకునేలా కేసును రీ ఓపెన్ చేసి విచారించాలని హోంమంత్రికి అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆసుపత్రులలో గల రక్తనిధి, రక్త నిల్వ కేంద్రాల్లో గత 18 సంవత్సరాలుగా అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 149 మంది సిబ్బంది సమస్యలను పరిష్కరించి.. కనీస వేతనం ఇవ్వాలని వారు వేడుకున్నారు.

తన కొడుకును చిత్రహింసలు పెట్టి చంపేశారని.. వారిపై కేసు పెట్టడానికి వెళితే గుంటూరు కొత్త పేట పోలీసులు కేసు తీసుకోకుండా.. వైసీపీ వాళ్లతో కుమ్మక్కై తననే అవమానిస్తున్నారని.. గుంటూరుకు చెందిన బడిగినేని పద్మావతి వాపోయారు. తన కుమారుడి చావుకు కారకులైన వారికి కఠిన శిక్షపడేలా చూడాలని కోరారు.

గత25 సంవత్సరాలనుండి పంచాయితీరాజ్ మరియు %=ఔూ% మండల పరిషత్ కార్యాలయం నందు రోజువారి వేతనం నిమిత్తం బోర్ మెకానిక్స్ గా(చేతిపంపు మెకానిక్స్) పనిచేస్తున్నామని.. తమకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనం పెంచాలని వారు వేడుకున్నారు.

## మహర్షి శ్రీ వాల్మీకి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించిన గాజువాక టిడిపి శ్రేణులు

ప్రజా భూమి గాజువాక

గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు సూచనలతో పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గాజువాక నియోజకవర్గం బీ సీ విభాగం ఆధ్వర్యంలో సంస్కృత రామాయణ మహాకావ్యా గ్రంథ సృష్టికర్త మహర్షి శ్రీ వాల్మీకి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాజువాక బీసీ విభాగం అధ్యక్షులు తమిరె శివప్రసాదరావు మాట్లాడుతూ ముందుగా ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మహర్షి శ్రీ వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు " కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు " అన్నట్టుగా రామాయణ మహా గ్రంథాన్ని చూసినట్టయితే తండ్రి మాట విన్న కొడుకుగా, గురువులను గౌరవించే శిష్యునిగా, చెడు పనులు చేసే వారిని అంతం చేసే వ్యక్తిగా, అన్నదమ్ములు ఎలా ఉండాలో, ఏకపత్నీవ్రతునిగా, ధర్మాన్ని నాలుగు పాదాలపై నడిపిన వ్యక్తి గా, సమాజంలో ఎన్నో



విషయాలలో వ్యక్తులు ఎలా నడవాలో, ఆదర్శవంతంగా ఎలా ఉండాలో, తెలియజేసే మహా కావ్యమే సంస్కృత రామాయణం అని అన్నారు అటువంటి రామాయణాన్ని మహా గ్రంధాన్ని రచించిన మహర్షి శ్రీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు చెరుకూరి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు అక్కిరెడ్డి శ్రీను, విందుల రాజు, దీప్తి ట్రావెల్స్ వర్మ, అప్పారావు, శ్రీను, నూకరాజు, లక్ష్మి, పద్మావతి, రమణమ్మ, భవాని, తదితర యన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కణితి పాఠశాలకు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 ఇయర్స్ బాల బాలికల నెట్ బాల్ టోర్నమెంట్

ప్రజా భూమి గాజువాక

కణితి పాఠశాలను గాజువాక నియోజకవర్గ శాసన సభ్యులు పల్ల శ్రీనివాసరావు కణితి పాఠశాలకు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 ఇయర్స్ బాల బాలికల నెట్ బాల్ టోర్నమెంట్ ను ఉద్దేశించి పర్యవేక్షణ చేశారు స్థానిక 87వ కార్పొరేటర్ అయినటువంటి బోండా జగన్నాథం ఈ టోర్నమెంట్ను కు కావలసినటువంటి మౌలిక సదుపాయాలను మరియు అవసరాలను పై ప్రత్యేక దృష్టి సారించి శాసనసభ సభ్యులైన పల్ల శ్రీనివాసరావు కి బోండా జగన్నాథం తెలియజేయడం జరిగింది .ఈ టోర్నమెంట్ను దిగ్విజయంగా పూర్తి చేయడానికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని, గాజువాక శాసనసభ్యులు పళ్ళ శ్రీనివాస్ రావు తెలియజేయడం జరిగింది. అలాగే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలోనే సుమారు 300 స్కూళ్లలో అత్యధికంగా క్రీడల్లో రాష్ట్ర స్థాయి మరియు జాతీయస్థాయికు కనితి పాఠశాల నుండి ప్రాతినిధ్యం వహించడం వల్ల 180 పాయింట్లు తో జిల్లాలోని ప్రథమ స్థానాన్ని కనితి పాఠశాల కైవసం చేసుకున్నందుకు స్థానిక శాసనసభ్యులు పల్ల శ్రీనివాసరావు




మరియు స్థానిక 87వ కార్పొరేటర్ బోండా జగన్నాథం విద్యార్థులను మరియు పాఠశాల సిబ్బందిను ఈ సందర్భంగా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో విజయరామరాజు, సత్తిబాబు, వర్రే రాంబాబు, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ,సూరిశెట్టి పెంటారావు, పోతల కృష్ణ,జాన్ రమేష్,భాగ్యలక్ష్మి, ఇందిరా ప్రియదర్శిని,దాలయ్య, మూర్తి,కళ్యాణ్ చక్రవర్తి, ఆదినారాయణ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పల్లె పండగ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే కు అభినందనలు



ప్రజా భూమి గాజువాక: అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కేంద్రమైన. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలంలో వెన్నెల పాలెం, గ్రామానికి పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు విచ్చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, అలాగే ఎంపీటీసీ అరుణ కుమారి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో సమస్యలు గురించి నేరుగా పెందుర్తి ఎమ్మెల్యే వివరించిన సర్పంచ్ వెన్నెలఅప్పారావు. 33 లక్షల. వర్కు ఇచ్చినందున .గ్రామ సర్పంచ్ వెన్నెల అప్పారావు మరియు అరుణ కుమారి పాలకవర్గం సభ్యులు మహిళలు తదితరులు అభినందనలు తెలిపారు.

## కురుస్తున్న వర్షాలకు కొండపైను కూలిన ఇల్లు...

ప్రజా భూమి గాజువాక:



పెదగంట్యాడ మండలం 64వ వార్డు కొంగపాలెం గ్రామంలో గత మూడు రోజుల కురుస్తున్న వర్షాలకు కొండపైను కూలిన ఇల్లు... ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న గాజువాక నియోజకవర్గ వైఎస్ఆర్పిపి పరిశీలికలు తిప్పల దేవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో 64 వ వార్డు ఇంచార్జ్ ధర్మాల శ్రీను, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చిన్నతల్లి గారు, మరియు పలువురు సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది...

# రావికంపాడు ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆదికవి వాల్మీకి జయంతి

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు నందు ప్రభుత్వ ఆదేశముల మేరకు "ఆదికవి వాల్మీకి" జయంతి కార్యక్రమం నిర్వహించి నట్లు ప్రధాన ఉపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు చెప్పారు. ఈ కార్యక్రమం నందు ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సంస్కృతంలో రామాయణం వ్రాసి ఆదికవిగా ప్రసిద్ధుడైనాడు. ఆయన వ్రాసిన రామాయణం మనుష్యులు మధ్య బంధాలు, అనురాగం, ఆప్యాయత, పెద్దల పట్ల గౌరవం మొదలైన మంచి గుణాలు కనపడతాయి ఆయన అన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, సతీష్ కుమార్, నాగేశ్వరరావు, రమేష్, బాలాచలం, మురళీ, రాధాకృష్ణ, దేవప్రియ, విజయకుమారి, చైతన్య, సుజాత, జయశ్రీ, ప్రియాంక, రాజశ్రీ పాల్గొన్నారు. తెలుగు ఉపాధ్యాయులు నాగేశ్వరరావు మాట్లాడుతూ వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవి.రామాయణాన్ని వ్రాశాడు. ఈయన్ని సంస్కృతభాషకు ఆదికవిగా గుర్తిస్తారు. ఇతడే శ్లోకమనే ప్రక్రియను కనుగొన్నాడు.ప్రచేతసుని పుత్రుడు కాబట్టి అతడు ప్రాచేతసుడు అని కూడా ప్రసిద్ధం మహర్షి వాల్మీకి,వల్మీకము (పుట్ట) నుండి వెలుపలికి వచ్చిన వారు కావున వాల్మీకి. రామరామ అని తపస్సుచేసిన వారు కావున మహర్షి, రాముడి జీవితచరిత్రను రామాయణముగా మహాకావ్యరచన గావించి నవాడిగా ఆదికవి అయ్యారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 6 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

## పోలవరం శాసనసభ్యులు- చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి




పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన ప్రతి పనిని పూర్తి చేస్తామని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలం జీలుగుమిల్లి పంచాయితీ రామన్నపాలెం, చంద్రమ్మ కాలనీ మరియు తాటియాకులగూడెం పంచాయతీలలో గ్రామస్తులు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కి ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు.పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు సందర్భంగా గ్రామాల్లో సిసి రోడ్లు మరియు పలు అభివృద్ధి కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ పేరుతో ఒకేసారి రికార్డ్ స్థాయిలో సిమెంట్ రహదారుల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనుల నిర్వహణకు చర్యలు తీసుకోవడం ఓ చారిత్రక ఘట్టమన ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, టిడిపి మండల అధ్యక్షులు సాయి , జనసేన జిల్లా కార్యదర్శి పసుపులేటి రాము,కూటమి మండల అధ్యక్షులు, కూటమి నాయకులు, ప్రజా ప్రతి నిధులు, మండలరెవెన్యూ అధికారులు, అభివృద్ధి అధికారులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

# విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాభూమి, ఏలూరు జిల్లా

ఏలూరు ఎపి ట్రాన్స్ కో 132 /33 కెవి ఏలూరు వంగాయగూడెం సబ్ స్టేషన్ లో అత్యవసర పనులు మరమత్తులు నిమిత్తం తేది. 18.10.2024 అనగా శుక్రవారం నాడు ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేత.

విద్యుత్తు సరఫరా నిలిపివేయు ప్రాంతాలు

ఏలూరు టౌన్ , ఏలూరు రూరల్, వట్లూరు, శాంతి నగర్, శనివారపు పేట, పులపర్రు, కలెక్టర్ బంగ్లా, కలెక్టరేట్ , ఆశోక్ నగర్, ఆర్ ఆర్ పేట, సంతోష నగర్, కోటదిబ్బ, ఏలూరు వన్టౌన్, ఏలూరు టూ టౌన్, ఏలూరు త్రీ టౌన్, వెంకన్నట్యాంక్, కలపర్రు, పెదపాడు మండలం, కొత్తూరు జూట్ మిల్, తంగెల్లముడి, జానంపేట, ఏలూరు తదితర ఏరియాల నందు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏ.పి.ఇ.పి.డి.సి.ఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.ఎం. అంబేద్కర్ తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# భూసేకరణలో అభ్యంతరాలన్నిటినీ పరిష్కరిస్తాం.

## జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

జీలుగుమిల్లి నుండి పట్టిసీమ వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి 365 బిబి కోసం చేపట్టిన భూసేకరణలో భూ యజమానుల అభ్యంతరాలన్నిటిని పరిశీలించి, పరిష్కరిస్తామని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం భూ సేకరణపై రెవెన్యూ అధికారులు, భూ యజమానులతో సమావేశం నిర్వహించారు. భూ సేకరణ పై భూ యజమానులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసి, భూ రికార్డులను పరిశీలించారు. రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న వారికి నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో సేకరిస్తున్న భూముల్లో ఎల్.టి.ఆర్ వివాదాలు, గిరిజన, గిరిజనేతర వివాదాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నాము. భూ సేకరణలో నమోదు కాని భూ వివరాలను తిరిగి నమోదు చేసి, ఆయా భూముల యజమానులకు నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇందుకోసం తిరిగి కొత్త నోటిఫికేషన్ ఇస్తామని తెలిపారు. భూ సేకరణ వ్యవహారమంతా పారదర్శకంగా నిర్వహించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఎక్కువ సమయం కేటాయించి, ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. జీలుగుమిల్లి నుండి పట్టిసీమ వరకు మూడు మండలాల నుండి వెళుతున్న ఈ జాతీయ రహదారి 12 గ్రామాలను కలుపుకుంటూ 40 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుపుకుంటుందని స్పష్టం చేశారు. ఈ రహదారి నిర్మాణం కోసం సేకరిస్తున్న 250 ఎకరాలలో 150 ఎకరాలు జరాయితీ భూములు కాగా మిగిలిన 100 ఎకరాలు ప్రభుత్వ భూములుగా తెలిపారు. బుట్టాయిగూడెం మండలంలో 34 ఎకరాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం తహసిల్దార్ చలపతిరావు, డిప్యూటీ తహసిల్దార్ పాయం రమేష్, సీనియర్ అసిస్టెంట్ గంగరాజు, నేషనల్ హైవే తహసిల్దార్ పోతురాజు, డిప్యూటీ తహసిల్దార్ సుధాకర్, వీఆర్వో తెల్లం పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాముని దివ్య చరితను మానవాళికి అందించిన వాల్మీకి మహర్షి

- వాల్మీకి, బోయ సోదరుల విజ్ఞప్తిని గౌరవించి రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఆదేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..
- తెదేపా తోనే బీసీలకు సముచిత స్థానం - ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి..

ప్రజా భూమి /ఏలూరు



పురుషోత్తముడు శ్రీరాముని దివ్య చరితను పరమ పవిత్రమైన రామాయణం రూపంలో వాల్మీకి మహర్షి ప్రపంచానికి అందించారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో కొనియాడారు.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యాలయం సిబ్బంది వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.. బోయవానిగా జన్మించిన రత్నాకరుడు మహర్షిగా పరివర్తన చెందిన తీరు మానవ జీవితంలో మార్పును సూచిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.. ఒక పక్షి మరణం బోయవాడిని మహర్షిని చేసిందని ఎంపీ పుట్ట మహేష్ కుమార్ తెలిపారు.. తెదేపా యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా బోయ, వాల్మీకి సోదరులు రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతిని నిర్వహించాలని కోరిన విషయాన్ని కూటమి ప్రభుత్వం అధికారం రాగానే ఆదేశాలు జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.. వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం బీసీలకు తమ ప్రభుత్వం ఇస్తున్న సముచిత స్థానానికి నిదర్శనమని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు.. తెలుగుదేశం పార్టీ బీసీలకు పుట్టినిల్లు అని, వారి ఆత్మ గౌరవాన్ని పెంపొందించే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.. ఎంపీ కార్యాలయంలో జరిగిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో కూటమి నాయకులు నందిగం సీతారామ తిలక్( బాబి) , మాగంటి హేమ సుందర్, వీర్ల ప్రతాప్, నందిగం రవిచంద్ర (రవి), చల్లగొళ్ళ సుమన్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ నిధులతో పోలవరం అభివృద్ధి

## 20 కోట్లతో పనులు ప్రారంభం

## 100 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం- శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి




పంచాయతీరాజ్ నిధులతో పోలవరం నియోజవర్గంలోని ఏడు మండలాలను అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్తామని శాసనసభ్యులు బాలరాజు అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని ఏడు మండలాలలో 20 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు మట్టి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. పోలవరం నియోజకవర్గం లో 100 కోట్ల రూపాయలతో ప్రణాళికను తయారుచేసి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి అందించమని ఆయన చెప్పారు. ఆ నిధులు రాగానే ప్రతి మండలంలో కూడా అభివృద్ధిని చేసి చూపిస్తామని అన్నారు. కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రతి పనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని చెప్పారు ప్రతి వీధిలో కూడా సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు గతంలో ఇళ్ల నిర్మాణం కోసం చాలీచాలని నిధులు మంజూరు చేసే వారిని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ప్రతి ఇంటి నిర్మాణం కోసం నాలుగు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గత పాలకులు నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గం పది సంవత్సరాలు వెనక్కి పోయిందని ఆయన ఆయన దుయ్యబడ్డారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గం లో ఏ ఒక్క రోడ్డు కూడా బాగోలేదని రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని వాటిని కూటమీ ప్రభుత్వం సాయి శక్తుల పునః ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా కుటమి ముందడుగు చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పల్లె పండుగలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిజెపి నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్వినియోగమవుతున్న, పల్లెపండుగ నిధులు






ప్రజాభూమి, బుట్టాయగూడెం.

పల్లె పండుగ నిధులను పక్కదారి మళ్ళిస్తున్న నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పి.మంగరాజు డిమాండ్ చేశారు. నిధుల దుర్వినియోగం విషయంపై బుట్టాయగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జ్యోతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ మండలంలోని రెడ్డి గణపవరం గ్రామపంచాయతీలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా మంజూరు చేసిన 20 లక్షల రూపాయలను పంచాయతీలోని గిరిజనేతర ప్రాంతాల్లో, వ్యక్తిగత ప్రయోజనాల కోసం సిసి రోడ్ల నిర్మాణం చేస్తూ, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఒక పార్టీ నాయకుడి ఇంటికి 130 మీటర్ల రోడ్డును నిర్మాణం చేస్తున్నారని, ఆ రోడ్లో ఏ విధమైనటువంటి ఇతర జనావాసాలు లేవని తెలిపారు. కేవలం ఒక వ్యక్తి ఇంటి కోసం సుమారు 5 లక్షల రూపాయలను ఖర్చు చేయడం ప్రజాధనాన్ని దుర్వినియోగపరచడమేనని తెలిపారు. నిధులు దుర్వినియోగం పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సమస్యను పరిష్కారం చేస్తానని, పల్లె పండుగ నిధులను గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల నిధులు మొదటి ప్రాధాన్యత గిరిజన ప్రాంతాలకు ఇస్తామని స్వయంగా ఎమ్మెల్యే హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ నాయకుడు జి. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం, గిరిజన నివాస ప్రాంతాల మౌలిక సౌకర్యాల కోసం గ్రామ సభలో చేసిన తీర్మానాలను తారుమారు చేసి గిరిజనేతర ప్రాంతాలకు నిధులు మళ్ళించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గిరిజన ప్రాంతాలకు కేటాయించిన పల్లె పండుగ నిధులను దారి మళ్ళించడం, గ్రామ సభ తీర్మానాలను తారుమారు చేయటం చట్ట విరుద్ధమని ఆయన తెలిపారు. గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తున్న అధికారులపై, రాజకీయ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన నివాస ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా పంచాయతీ నిధులను గిరిజనేతర ప్రాంతాలకు ఏ విధంగా ఖర్చు పెడతారని ప్రశ్నించారు. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని ఆ సమస్యను కూడా పరిష్కారం చేయాలని కోరారు. పల్లె పండుగ నిధులను పారదర్శకంగా ఖర్చు చేయాలని , గిరిజన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో జ్యోతికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి గణపవరం గ్రామ మాజీ సర్పంచ్ కోర్సా జలపాలు, కుంజా రవి, కె.రామచంద్రం, పి.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనేతరులతో గ్రామసభ పెట్టిన బార్ షాప్ తీర్మానాన్ని రద్దు చేయాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



పెస చట్టానికి వ్యతిరేకంగా గిరిజనేతరులతో గ్రామ సభ ఏర్పాటు చేసి, మెజారిటీ వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు లేకుండా తీర్మానం చేసిన రేఖపల్లి బార్ తీర్మాన్నని రద్దు చెయ్యాలని, స్థానిక రేకపల్లి నాయక పోడు గిరిజనులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రేఖపల్లి బార్ షాప్ విష్యమై రేఖపల్లి గ్రామ సచివాలయంలో పంచా యతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసారు. ఆ గ్రామ సభకు లోకల్ గ్రామస్థులకు కనీసం సమాచారం ఇవ్వకుండా పంచాయతీ కి సంభందం లేని వారిని కూర్చోబెట్టి తీర్మానం చేసారు, పైగా రేఖపల్లి గ్రామస్థులు గ్రామసభ కు హాజరైనట్టు ఫార్జరీ సంతకాలు చేసారని, దీని పై పంచాయతీ కార్యదర్శి పై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో స్పందించి చర్య తీసుకోని పెస చట్టానికి వ్యతిరేకంగా చేసిన తీర్మానం నీ రద్దు చెయ్యాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కు రేఖపల్లి గ్రామ పెద్దలు గ్రామస్థులు యువకులు గురువారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిక్కాల బాలకృష్ణ, వీర్ల నాగేశ్వరావు, వెతకాని రాములు, కొట్టి ముత్యాల రావు, కొట్టి కన్నంరాజులు,వీర్ల శ్రీనివాస్, చింతకాయల భవాని, బేతి రాజేష్, సారా పాండు రాజు, బేతి వీరబాబు, గంగుల నాగేశ్వరావు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సబ్స్టేషన్ల ముందు నిరసన కార్యక్రమం




ప్రజాభూమి, వి.ఆర్.పురం

విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ విద్యుత్ సబ్స్టేషన్ ల ముందు నేడు నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునివ్వడం జరిగిందని, కావున నేడు జరిగే ఈ నిరసన కార్యక్రమంలో ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పూనెం. సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం రేకపల్లిలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసరాల ధరలు పెరగడం వలన ఆర్థిక భారాలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరల ఉన్న మీటర్లు ఊడబీకి స్మార్ట్ మీటర్లు పెడతామని ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదం తెలపడం మూలుగుతున్న నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఉందని, తక్షణమే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబం పై భారాలను మోపబడే ఈ స్మార్ట్ మీటర్ల విధానంపై జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి సోయం చినబాబు, పులి సంతోష్ కుమార్, పంకు సత్తిబాబు, కారం సుందరయ్య, పూనెం ప్రదీప్ కుమార్, గుండిపూడి లక్ష్మణరావు, కమ్మచిచ్చు సత్యనారాయణ, పోడియం శ్రీరామ్మూర్తి, శ్రీరపు తాతబాబు, నాలారపు ప్రకాష్ రావు, వేటగాని సూరి పాల్గొన్నారు.

# ఊరి మధ్యలో మద్యం షాపు వొద్దు

## (రేఖపల్లి గ్రామస్థులు.)

ప్రజాభూమి, వి.ఆర్.పురం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం దుకాణాలు లాటరీ ద్వారా దక్కించుకున్న వారు రేఖపల్లి టి ట్రైం ప్రక్కన బేతి ఆదిలక్ష్మి ఇంటిలో మద్యం షాపు ఏర్పటు చెయ్యాలని చూస్తున్నారని, అలా పెట్టడం ద్వారా పక్కనే గిరిజన కుల దైవలైన రాజుల స్వామి గుడి వుంది కాబట్టి జాతర సమయంలో మా జాతరకు అడ్డుగా ఇబ్బందిగా ఉంటుందని అందుకే ఊరి మధ్యలో మద్యం షాపు పెట్టొద్దు అని స్థానిక నాయకపోడు గిరిజనులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతే కాకుండా పక్కనే పిల్లలు ఆట స్థలం, వ్యవసాయ భూములు వున్నాయి మందు బాబులు అట స్థలం వ్యవసాయ భూములలో మందు తాగటం వలన మద్యం సీసాలు రైతులకు గుచ్చుకునే ప్రమాదం వుంది, అలాగే స్కూల్ పిల్లలు కాలేజీ పిల్లలు ప్రయాణికులు బస్సు మేజిక్ లు ఎక్కే ప్రదేశం కూడా అక్కడే కాబట్టి ఆ మద్యం షాపును అక్కడ పెట్టాలనే ఆలోచనను గ్రామపంచాయతీ వారు మార్చుకోవాలని, పైగా గ్రామస్తులంతా బార్ షాప్ అక్కడ పెట్టడానికి ఒప్పుకున్నట్టు దొంగ సంతకాలు పెట్టి పంచాయతీ తీర్మానం చేసారని, అందులో వున్నవారిని అడిగితే మేము సంతకాలు పెట్టలేదు మమ్ములను అడగలేదని గ్రామపెద్దలకు చెప్పారు కాబట్టి ఆ మద్యం షాపు కి ఇచ్చిన తీర్మానని రద్దు చెయ్యాలని కోరుతూ మండల తహసిల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది కన్నరవు కు గురువారం మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు చిక్కాల బాలకృష్ణ, వెతకాని రాములు, వీర్ల నాగేశ్వరావు, కొట్టి కన్నం రాజులు, గ్రామ యువకులు గ్రాస్తులు కొట్టి ముత్యాల రావు, రాజులస్వామి వారి పూజారి సారా పాండు రాజు, వీర్ల శ్రీనివాస్, చింతకాయల భవాని శంకర్, చిక్కాల భద్రయ్య, గంగుల నాగేశ్వరరావు, బేతి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# తుని మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు

## మౌళిక వసతులు కల్పిస్తామన్న యనమల దివ్య



ప్రజా భూమి తుని

ప్రజా బాంధవి యనమల దివ్య మాటంటే మహిళలకు భలే నమ్మకం సుమా.ప్రజా అవసరాలను గుర్తించి వాటికి త్వరితగతిన పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే యనమలదివ్య తీరు ప్రశంసలందుకుంటున్నాయి. అందకే ఏ ఊరు వెళ్ళినా ఏ వ ల్లె కె ళ్ళి నా రా వ వ మ్మా అభివృద్ధి ప్రదాయిని అంటూ మంగళ హారతులతో అఖండ స్వాగతం పలుకుతున్నారు.అభివృద్ధి పనుల శంఖుస్థాపనలకు వెళ్తున్న యనమల దివ్య అధికార కార్యక్రమాల కన్నా ప్రజల యోగక్షేమాలు తెలుసుకునేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు.ఇవాళ తుని టౌన్ ఉప్పరగూడెం పర్యటనలో ఎమ్మెల్యే యనమల దివ్య కు మహిళలు మంగళ హారతులు పెట్టారు.ఇక్కడ 80 లక్షల కూడా నిధులతో చేపట్టిన సిమ్మెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఆమె అనంతరం మహిళలతో ముచ్చటించారు.వారి సమస్యలను చాలా ఓపికగా తెలుసుకున్నారు.ప్రాధాన్యత ప్రకారం అన్ని ప్రాంతాలకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.మాజీ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్,రామచంద్రరాజు,పరవాడ తాతబాబు, టౌన్ నాయకులు మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ,సిద్దాంతపు సత్తిబాబు,జల్లు వాసు, కూరపాటి రఘు,బోడపాటి శ్రీను,వార్డు నాయకులు పల్లెల హనుమంతు, నరాలశెట్టి సత్యనారాయణ,ఆళ్ళ చిన్న, యండమూరి శ్రీను బాబు,ఈటు గణేష్,లంకా నారాయణ, రాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# చేబ్రోలు లో నట్టల నివారణ కార్యక్రమం



ప్రజాభూమి, గొల్లప్రోలు

గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో గురువారం నట్టల నివారణ కార్యక్రమం ప్రారంభించారు. పశుసంవర్ధక కాకినాడ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి గొర్రెలు మేకలలో నట్టల నివారణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ డిఆర్ హిమజ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు



ప్రజా భూమి కోటనందూరు

కాకినాడ జిల్లా, కోటనందూరు పోలీస్ స్టేషన్ లో గత ఐదు సంవత్సరం ల నుండి పనిచేస్తున్న 13 మంది పోలీస్ సిబ్బంది బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఎస్సై టి రామకృష్ణ ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ చెన్నకేశవ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పని చేయడమే ఒక సవాల్ అని, నిరంతరం ప్రజా సంరక్షణలో మనం ఉండాలని అన్నారు. ఇంతవరకు పోలీస్ స్టేషన్ లో పనిచేసిన సిబ్బందిని అభినందిస్తూ వీరు చేసిన సేవలను కొనియాడారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ దానిని అధిగమించి పనిచేయడం చాలా గొప్ప విషయమని, మీరు ఎక్కడ పని చేసినా పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, భార్యాబిడ్డలతో సుఖముగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సీఐ చెన్నకేశవరావు, ఎస్ఐ టి రామకృష్ణ బదిలీ అయిన సిబ్బందికి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న గ్రామ మహిళా పోలీసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ శృంగారి పీఠాధిపతులు పిఠాపురం శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్ వర్మ కు ఆహ్వాన పత్రిక



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ని శ్రీ శృంగొరి పీఠాధిపతులు గుడి మెల్లగా గ్రామం తాలూకా రాజోలు పీఠాధిపతులు ఆంధ్ర రాష్ట్రంలో నవంబర్ నెలలో విజయ యాత్ర అనుగ్రహించుటకు .కార్తీక మాసంలో జరగబోయే కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఆహ్వానించారు.24 .25 .26 .తేదీలలో గుడిమల్లక అనే గ్రామంలో శ్రీ ఉమా లక్ష్మి గణేశ్వర స్వామి వారి దేవాలయంలో శంకుస్థాపన కార్యక్రమానికి అనుగ్రహిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మను పీఠాధిపతులు సాలువతో సత్కరించి వేదమంత్రాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంగళపల్లి హనుమాన్ శర్మ కార్తీక్ శర్మ సుబ్రహ్మణ్య శర్మ తరుదరులు పాల్గొన్నారు.

# కె కొత్తగూడెం భూముల పోలవరం నష్ట పరిహారాల పై అధికారుల దర్యాప్తు



ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండల పరిధిలోని కె కొత్తగూడెం భూముల పోలవరం నష్ట పరిహారాలలో అక్రమాలు జరిగాయని, స్థానిక సీతంపేట గ్రామస్తులు ఉన్నత అధికారులకు చేసిన ఫిర్యాదుతో చింతూరు పోలవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్ డి సి) లక్ష్మీపతి తమ సిబ్బందితో రాజుపేట సచివాలయం వద్ద గురువారం దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు అధికారులు రైతుల వద్ద నుంచి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎస్ డి సి లక్ష్మీపతి మాట్లాడుతూ కే కొత్తగూడెం భూములలో పోలవరం నష్టపరిహారాల్లో మాకు అన్యాయం జరిగిందని, మేము తాతల కాలం నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని, మాకు రావలసిన పోలవరం నష్టపరిహారాలను వేరే వాళ్లు తీసుకున్నారని కోట్ల అప్పారావు, కోట్ల నరసింహారావు, ముత్యాల నాగరాజు, ముత్యాల చక్రపాణి తదితరులు ఫిర్యాదు చేయటంతో నేడు దర్యాప్తు ప్రారంభించామని, పూర్తిచేసిన దర్యాప్తు నివేదికలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళతామని ఆయన పేర్కొన్నారు.

# రాజకీయ వివక్షత లేకుండా నిధుల కేటాయింపు: సుపరిపాల లక్ష్యంగా యనమల దివ్య





ప్రజా భూమి కోటనందూరు

మండల టిడిపి అధ్యక్షుడు గాడి రాజబాబు ఆధ్వ ర్యంలో కోటనందూరు మండలంలో పల్లె పండుగ ప్రగతికి అండా కార్యక్రమం ఉత్సాహభరితంగా జరి గింది. ఎన్ఆర్జీసీ నిధులను ఎలాంటి రాజకీయ వివక్షత చూపకుండా అన్ని గ్రామాలకు సమ న్యాయం చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య విజ్ఞతకు జనం జేజేలు పలుకుతున్నారు.అభివృద్ధి స్ఫూర్తి ప్రదాయిని యనమల దివ్య నిధుల కేటాయింపుల్లో ఉదారతన చాటుకుంటు న్నారు.ఏ నియోజకవర్గంలో గత చరిత్రను తవ్వినా కనిపించని ఔదార్యం దివ్యమ్మ పాలనలో కనబడు తుంది. ఎందుకంటే ఒకే పర్యాయం ఒకే నిధులను అన్ని గ్రామాలకు సర్దుబాటు చేసిన ఎమ్మెల్యే అభివృద్ధే ఆలంబనగా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారు. ఈనేపథ్యంలో పల్లె పండుగ కార్యక్రమాలు గ్రామ గ్రామాన జాతరను తలపిస్తుంది. ఇందులో భాగంగా తుని, కోటనందూరు మండలాల్లో ఏర్పాటు చేసిన పల్లె పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే యనమల దివ్య సీనియర్ నేత యనమల రాజేష్తో కలిసి హాజరై య్యారు .రేఖవాని పాలెంలో ఎమ్మెల్యే యనమల దివ్యకు అఖండ స్వాగతం లభించింది. అనంతరం కూటమి నాయ కులతో కలిసి అభివృద్ధి పనులకు భూమి పూజచేసారు. అనంతరం మరువాడ లో కూడ సిమ్మెంట్ రోడ్లు పనులకు శంఖుస్థాపన చేశారు.. ఆతర్వాత కోటనందూరు మండలంలో గాడి రాజు బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పర్యటన సాగింది జగన్నాథపురంలో మాజీ సర్పంచ్ ఎర్రా చిన సత్య నారా యణ, లోవ దేవస్థానం చైర్మన్ గొర్లె అచ్చయ్య నాయుడు, సీనియర్ నేత మాతిరెడ్డి బాబులతో కలిసి అభివృద్ధి పనులకు యనమల దివ్య శంఖుస్థాపన చేశారు.కోటనందూరులో మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శుభారంభం చేసారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, ,అప్పన రమేష్, బొప్పన రాంబాబు, బోనం చినబాబు,నడిగట్ల అర్జీ లక్ష్మి,పోలిశెట్టి రామలింగేశ్వర రావు, కోటనందూరు నాయకులు అంకం రెడ్డి రమేష్ ,బోడపాటి సత్యనారాయణ, వెలగా వెంకట కృష్ణారావు, చింతకాయల రవి, ఎల్ ఎస్, షేక్ నవాబ్ జానీ రేఖవాని పాలెంకు చెందిన కూటమి నాయకులు కిల్లాడ అప్పారావు, ముప్పిడి నానాజీ,కంకిపాటి రమణ,కొప్పినీడి బుజ్జి, ఉరుకూటు శ్రీను,మరువాడ నాయకులుపాల్గొన్నారు

# పల్లె పండుగ ప్రగతికి మార్పులు: మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పండుగ వాతావరణ స్టార్ట్ అయింది. పల్లె పండుగ ప్రగతికి మార్పులు కార్యక్రమంలో భాగంగా నేడు తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ యు.కొత్తపల్లి మండలంలో కొత్త ఇసుకపల్లి, పాత ఇసుకపల్లి గ్రామాలలో వారితో పాటుగా జనసేన ఇంచార్జి మర్రిరెడ్డి శ్రీనువాస్ పాల్గొన్నారు. అదే విధంగా కొత్తపల్లి గ్రామం, వాకతిప్ప, కుతుకుడుమిల్లి, గోర్స, కొండెవరం , రమణక్కపేట గ్రామం, నాగులపల్లి గ్రామాలలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ మత్స్యకారుల గ్రామాలు కోతకు గురైన సముద్ర తీరప్రాంతాన్ని పరిశిలించడం జరిగింది, ఈ తుఫాన్ కు ఉప్పాడలో మాయపట్నం, సూరాడపేట, జగ్గరాజు పేట గల ఇవ్వన్ని ప్రాంతాలలో ఇల్లులు సముద్రగట్టున ఉండడం వలన కోతకు గురైనవని, ఎన్నికలు ముందు ఇచ్చిన హామీ ప్రకారం పల్లెలను అభివృద్ధి చేస్తునామని, ఉప్పాడలో జియోట్యూబ్ ఏర్పాటు చేస్తామని కూటమి ప్రభుత్వం రాగానేనని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గ నేను తెలియజేయడం జరిగింది. వచ్చే రెండూ లేదా మూడు నెలలో పనులు ప్రారంబించే విధంగా ఆలోచనలు చేస్తున్నారని, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేను ఎన్నికలు పర్యటన ఉప్పాడ సమావేశంలో కోతకు గురైన ప్రాంతాలను అరికట్టడం జరుగుతుందని మాట ఇవ్వడం జరిగింది. యువగలం పాదయాత్ర సమయంలో ఉప్పాడ విచ్చేసినపుడు మత్స్యకారులు అందరూ ఇదే అడగడం జరిగిందని, కోత నుండి మత్స్యకారుల ప్రాంతాలను రక్షించమని కోరడం జరిగింది. ఇల్లులు పూర్తిగా పోయిన అందరికీ ఇల్లులు కట్టించి ఇచ్చే విధంగా గౌరవ జిల్లా కలెక్టర్ కి చెప్పడం జరిగింది, ప్రభుత్వం వీరి అందరిని ఆదుకుంటుంది అని అన్నారు. ఆర్డీవో వచ్చి నష్టపోయిన మత్స్యకారుల వివరాలు తీసుకుని వెళ్లారు, వారికీ రైస్ మరియు ఇతరేతర సహకారాలు అందేలా న్యాయం చేస్తారనితెలియజేసారు.

# పల్లె సీమల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజా భూమి గండేపల్లి .

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామాలను సాకారం చేసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నడుం బిగించారని,అందులో భాగంగానే పల్లె సీమల అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. గురువారం గండేపల్లి మండలంలో తాళ్లూరు,నీలాద్రి రావు పేట, జెడ్ రాగంపేట,పి నాయకంపల్లి, య ల్లమిల్లి గ్రామాలలో పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తో కలిసి భూమిపూజ చేశారు. ఉపాధి హామీ నిధులతో తాళ్లూరు 40 లక్షలు, నీలాద్రి రావు పేట 40 లక్షలు, జెడ్ రాగంపేట 10 లక్షలు, పి నాయకంపల్లి 15 లక్షలు, య ల్లమిల్లి 40 లక్షలు నిధులు తీసుకురావడం జరిగిందని అన్నారు. నీలాద్రి రావు పేటలో పద్మ ఇండస్ట్రీస్ అధినేత కంచర్ల శ్రీనివాస్ ఆరో ప్లాంట్ రిపేర్ నిమిత్తం 2 లక్షల రూపాయలు విరాళంగా అందించారు. వారిని ఎమ్మెల్యే నెహ్రూ సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ గడచిన ఐదేళ్లకాలంలో గ్రామాలు కనీస అవసరాలకు నోచుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు,పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, కుంచే రాజా, కోర్పు సాయి తేజ, జాస్తి వసంత్, శీలామంతుల వీరబాబు, కురుకూరి వీర వెంకట చౌదరి, పయిణి వెంకటేశ్వరరావు, దాపర్తి సీతారామయ్య,అడబాల భాస్కరరావు,పాలకుర్తి ఆదినారాయణ, మలిరెడ్డి పాపారావు, సూరంపాలెం బాలు, మేడు బోయిన శ్రీను,పెనుమర్తి భాస్కరరావు, ఎంపీడీవో నాతి బుజ్జి, ఎమ్మార్వో శ్రీనివాస్, ఏపీవో భ్రమరాంబ, కార్యదర్శులు తరంగిణి, శిరీష, కూటమి నాయకులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విరాట్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం కాకినాడ జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం తరపున నామినేటెడ్ పోస్ట్ కల్పించాలి



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అనుబంధ సంఘం 563/73 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు పుట్ట భాస్కర్ రావు,కాకినాడ జిల్లా అధ్యక్షులు పెంటపాటి వీరబాబు,కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు వెదురుపర్తి గాయత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్ణకార సంఘం కార్పొరేషన్ నామినేటెడ్ పోస్టుపై ప్రస్తావన తేవడంపై శ్రీ విరాట్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం కాకినాడ జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం తీవ్ర సంతృప్తిని వ్యక్తం చేస్తుందని,మా విశ్వబ్రాహ్మణ జాతిలో మమేకమైన పంచ వృత్తులను అందులో ఒక వృత్తి అయిన స్వర్ణకార వృత్తిని విడదీసి దానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం మమ్మల్ని విభజించడం నాయకులు ఎప్పటికైనా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని ముందు నుండి శ్రమపడిన వారిని నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ కు ఒక చైర్మన్ ను ప్రకటించి ప్రతి జిల్లాకి ఒక డైరెక్టర్ ను ప్రకటిస్తే పంచ వృత్తులు చేస్తున్న ప్రతి విశ్వబ్రాహ్మణుడు లబ్ధి పొందుతారని ప్రతి విశ్వబ్రాహ్మణుల కుటుంబం ఏకకంఠంతో తెలుపుతున్నామని అన్నారు.మేమ్ము ఎవరిని కించపరచట్లేదు అని విశ్వబ్రాహ్మణులకు చేసిన వాగ్దానాలను మరిచిపోవద్దని దానిలో స్వల్ప మార్పులు చేసిన మాకు న్యాయం జరిగేలా చూడమని అంతేకానీ స్వర్ణకారు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై పుఃనర ఆలోచన తీయాలని అన్నారు.అలాగే నాయి బ్రాహ్మణులకు ప్రతి దేవాలయంలో ఒక నామినేటెడ్ పోస్ట్ ఇవ్వడం జరిగిందని,ప్రతి విశ్వబ్రాహ్మణుడు ఆలయం నిర్మాణం నుండి పసిడి కుండలి వరకు వృత్తిని చేస్తున్నారని,అటువంటి విశ్వబ్రాహ్మణులకు కూడా నామినేటెడ్ పోస్టులు ఇప్పించగలరని కోరుకుంటున్నామన్నారు. ఇప్పటికైనా విశ్వబ్రాహ్మణుల శ్రమను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం నాయకులు కాకినాడ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి కడారి సాయిబాబు, కాకినాడ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రచార కార్యదర్శి మండ బ్రహ్మాజీ, కాగిత నాగేశ్వరరరావులు, పిఠాపురం మండల అధ్యక్షులు ద్వారపూడి సత్తిబాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీను, కె.నారాయణ మూర్తి, బి.వరప్రసాద్, ఎల్.పాపచారి, ఎం.మాణిక్యం,పాటోజు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో మౌళిక సౌకర్యాల కల్పనే ధ్యేయంగా పల్లె పండుగలు

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



ప్రజాభూమి శంఖవరం :

జాతిపిత మహాత్మ గాంధీ కన్న కలలైన గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రతీ పల్లెలోనూ మౌళిక సౌకర్యాల కల్పన అవసరమని, వాటి సాధనే ధ్యేయంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పల్లె పండుగలు నిర్వహిస్తుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు. పల్లె పండుగల్లో భాగంగా గురువారం శంఖవరం మండలంలోని గౌరంపేట, జి కొత్తపల్లి, వి వెంకటాపురం, శంఖవరం, కత్తిపూడి, వజ్రకూటం, సీతయ్యమ్మపేట గ్రామాల్లో ఎమ్మెల్యే సత్యప్రభ రాజా సిసి రోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపన చేసారు. శంఖవరం మండలంలో 2కోట్ల 45లక్షల రూపాయిలతో చేపట్టే సిసి రోడ్లు, బిటి రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గ్రామాల్లో రహదారుల అభివృద్ధి చేయడం ద్వారా వ్యాపార లావాదేవీలు పెరగడంతోపాటు, ఆయా గ్రామాల్లో ఆర్థికోన్నతికి దోహదపడతాయన్నారు. అనంతరం శంఖవరం మార్కెట్ యార్డు వద్ద శంఖుస్థాపన చేసి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. తొలుత శంఖవరంలో టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ నేతృత్వంలో వేద పండితులు వేద మంత్రోచ్ఛారణలతో, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. కత్తిపూడిలో వెన్నా శివ, వజ్రకూటంలో కీర్తి సుభాష్, నెల్లిపూడిలో బద్ది రామారావు నేతృత్వంలోనూ ఎమ్మెల్యే సత్యప్రభకు టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ సుబ్రహ్మణ్య శర్మ, ఎన్ఆర్ఇజిఎస్ ఇన్ఛార్జ్ శ్రీనివాస్, టిడిపి నేతలు బచ్చుల గంగ, కేళంగి జనార్ధన్, యాళ్ళ జగదీష్,మేకల కృష్ణ, కర్ణం సుబ్రహ్మణ్యం,సాధనాల లక్ష్మీబాబు, బొర్రా వాసు, రౌతు శ్రీను, ఈగల దేవుళ్ళు, పాకల ప్రసాద్, నాయుడు ఈశ్వరరావు, కంచిబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యు కొత్తపల్లి మండలంలో పలువురు కుటుంబాలను కలిసిన మాజీ ఎంపీ గీత

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలంఈరోజు కొమరగిరి గ్రామంలో పిఠాపురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అయిన నరకుర్తి వెంకటలక్ష్మి గారి భర్త నరకుర్తి ప్రకాష్ రావు గారు మరణించగా కాజులూరి సుబ్బి రెడ్డి గారి తల్లి సూర్యనారాయణమ్మ గారు మరణించగా పరిమి రామసత్యము గారి తల్లి రాజేశ్వరి గారు మరణించగా ఉప్పాడ కు చెందిన ఎరిపిల్లి రాంబాబు గారి కుమారుడు ఎరిపిల్లి శివశంకర్ మరణించగా జొన్నల గురువు నందు ఎంపీటీసీ సభ్యులు బర్రె రవి పెదనాన్న గారేనా బర్రె నాగేశ్వరరావు గారు మరణించగా వారి కుటుంబ సభ్యులను కాకినాడ మాజీ పార్లమెంటు సభ్యురాలు పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ గారు పరామర్శించారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆనాల సుదర్శన్ కారే శ్రీనివాస్ ఉమ్మడి జాన్ శెట్టి బత్తిన నాని మెరుగు ఎల్లాజీ బొందు రాంబాబు గింజల శ్రీనివాస్ సాకా చిన్నబ్బాయి వడ్డీ నాగమణి ఆలపు సుధారాణి బర్రె రవి మచ్చ విజయ తాత మే డే సూర్య ప్రకాశ్ రెడ్డి కారేకిరణ్ యనమల రెడ్డి కొప్పిశెట్టి నాగేశ్వరరావు కొండమూరి కామేశ్వరరావు బోడపాటి రాజేష్ పాల్గొనారు



## సమీకృత వ్యవసాయ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి!

### జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమార్.




ప్రజాభూమి, రామచంద్రపురం.
ప్రతీ రైతూ సమీకృత వ్యవసాయ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్ కుమార్ అన్నారు.ఈమేరకు గురువారం కాజులూరు మండలం శీల రైతు సేవ కేంద్రం పరిధి లో "పొలం బడి" కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి విజయ్ కూమార్ హాజరై మాట్లాడుతూ వ్యవసాయంలో ఎరువులు , పురుగుమందులు వాడకాన్ని తగ్గించి సహజ సిద్దమయిన జీవన ఎరువులు మరియు కషయాలతో నాణ్యమైన పంటను పండించాలని సూచించారు. ఈవిధంగా పండించిన పంటను రైతులు సంఘాలుగా ఏర్పడి తమ పండించిన పంటకు మంచి ధరలు వచ్చేలా ఎఫ్ పి వో (రైతు ఉత్పాదక సంఘం) వారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయంలో లాభసాటిగా మార్చేందుకు కొత్త కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలని అందులో భాగంగా సమీకృత వ్యవసాయ విధానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో శీల గ్రామ సర్పంచ్ కోమలి వెంకటరమణ ,కరప డివిజన్ ఏడిఏ కే .బాబురావు , కాజులూరు మండల వ్యవసాయ అధికారి వి .అశోక్ , గ్రామ వ్యవసాయ సహాయకులు యం.రామకృష్ణ ,రైతులు గరగ కొండలరావు , చిట్నీడి సత్యనారాయణ , చిట్నీడి.సూర్యనారాయణ , నల్లమిల్లి రామారెడ్డి , చిట్నీడి వెంకటరమణ , గుంటముక్కల సుబ్బారావు , గుంటముక్కల వెంకటేశ్వరరావు ,పాల్గొన్నారు.

## హసన్ బాదలో ఉపాధి హామీ పథకంపై గ్రామసభ!




ప్రజాభూమి, రామచంద్రపురం
రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ సభ నిర్వహించారు.ఫీల్డ్ అసిస్టంట్ వజ్రపు ఆనంద బాబు నిర్వహణ లో ఏ పి ఓ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామ సభలో జె ఇ,ఇన్చార్జి ఏపీఓ ఈశ్వర్ గ్రామ ప్రజలకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అనేక అంశాలపై అవగాహన కల్పించారు.గ్రామంలో చేపట్టాల్సిన అనేక పనులను ఈసంధర్భంగా గుర్తించి తీర్మానం చేశారు.సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకాల ద్వారా గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియజేసారు.గ్రామస్థులు చేనేత శ్రామికుల పెద్దలు దొంతంసెట్టి సత్య ప్రకాష్ ఆధ్వర్యంలో చేనేత శ్రామికులు పలు సమస్యల పరిష్కారం కొరకు సర్పంచ్ కు వినతి పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీలం భవాని, వార్డ్ సభ్యులు ఉపాధి హామీ సభ్యులు, గ్రామస్థులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్ల గ్రామంలో మెగా ఉచిత పశువైద్య శిబిరం!

## 20వేల రూపాయులు మందులు ఉచితంగా పంపిణీ.

## 124 పశువులకు వైద్య పరీక్షలు నిర్వాహణ





ప్రజాభూమి, రామచంద్రపురం.
రామచంద్రపురం వెల్ల గ్రాపంచాయితి నందు మండపేట రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ట్రైనినింగ్ సెంటర్ సంయుక్త సం చాలకులు ఆర్.వెంకటేశ్వర్లు ఉచిత మెగా పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈమేరకు గురువారం ఈ శిబిరంలో సుమారు 20,వేల రూపాయలు విలువ గల గర్భకోశం ఉత్పత్తులకు మినరల్,కాలిష్యం,పిక్చర్, హార్మోన్ ఇంజెక్షన్లు మందులు ఉచితంగా పంపిణీ చేశారు.ఈశిబిరంలో 84 మంది రైతులకు గల 124 పశువులకు మండపేట ,వెల్ల, ద్రాక్షారామం, పామర్రు,పశువైద్యాదికారులు జి.వి.ఎన్.ప్రసాద్,పి.రామచంద్రరావు, ఎం.కృష్ణార్జున,ఎం బిందు, తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించారు.కాగా కోనసీమ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ బి.నాగేశ్వరరావు, రామచంద్రపురం ఎడి ఓ రామకృష్ణ లో ఆద్వర్యంలో మందులు ఉచితంగా పంపిణీ చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ వీరబోయిన సూరిబాబు, ఎంపీటీసీలు చిక్కాల స్వామి,మంచెం దేవి, సురేష్, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు , మండపేట ట్రైనింగ్ పశువైద్య సిబ్బంది, గోపాల్ మిత్ర, పశువైద్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ ఐ టి ఐ (కలెక్టరేట్ వెనుక )లో అక్టోబర్ 19 న వికాస ఆద్వర్యంలో జాబ్ మేళా

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.లచ్చారావు ఈనెల 19 వ తేదీ శనివారం ఉదయం "వికాస" ఆధ్వర్యంలో తూర్పు గోదావరీ జిల్లా కలెక్టరేట్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.లచ్చారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అక్టోబర్ 19వ తేదీన నిర్వహించే జాబ్ మేళలో శ్రీ రామ్ ఫైనాన్స్ లో మార్కెటింగ్, రికవరీ, సిస్టమ్ ఆపరేటర్స్ ఇండో ఎంఐఎం, పానాసోనిక్, హ్యుండయి కంపెనీలలో టెక్నిషియన్, ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమో,అండ్ డిగ్రీ, బిటెక్ ఉత్తీర్ణులైన 30 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులు. వీరి అర్హత మేరకు నెలకు రూ.10,000 నుండి రూ. 25,000 వరకు జీతం మరియు ఇన్సెంటివ్స్, భోజనం, వసతి అండ్ రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈనెల 31వ తేదీ శనివారం " కలెక్టరేట్ వెనుక గవర్నమెంట్ ఐ టి ఐ కాలేజ్ (బొమ్మూరు హార్లీక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా) రాజమహేంద్రవరం" వద్ద ఉదయం 9.30 గంలకు విద్యా అర్హతల సర్టిఫికెట్స్ జెరాక్స్ ల తో నేరుగా హాజరుకావలెనని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 7660823903 ను సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.




| S.NO | NAME OF THE ORGANIZATION | | NAME OF THE POST | QUALIFICATION | GENDER | SALARY | NO OF VACANCIES | WORKING LOCATION |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | SHRIRAM Finance | SHRIRAM FINANCE | MARKETING EXCUITIVE | ANY DEGREE | MALE / FEMALE AGE (35 YEARS BELOW | 18000/- | 3 | RAJAHMUNDRY |
| | | | RECOVERY EXCUITIVE | | | 18000/- | 3 | |
| | | | SYSTEM OPERATAR | | | 14500/- | 1 | |
| | | | GOLD MARKETING | | | 14500/- | 1 | |
| 2 | INDO-MIM | INDO MIM | TECHNICIAN | SSC, INTER, ITI(MECH/ FITTER), DIPLOMA(MECH) | MALE(BELOW 25 YEARS) | Rs.13,300/-+Rs.1500/- +FOOD+TRANSPORT | 50 | TIRUPATHI (RENUGUNTA) |
| 3 | Panasonic | PANASONIC | TECHNICIAN | SSC AND ABOVE | FEMALE(BELOW 30 YEARS) | RS. 13,000/- (FOOD+TRANSPORT) | 30 | SRICITY(NELLORE) |
| 4 | HYUNDAI MOBIS | HYUNDAI MOBIS | TECHNICIAN | ITI, DEGREE, DIPLOMA, B.TECH | MALE (BELOW 23 YEARS) | RS.15,000/- (Rs.12,200/- +RS.1000/- SKILL REWARD,BONUS RS.2000/-) +FOOD+TRANSPORT | 50 | ANANTHAPUR |

# ఉల్లాస కార్యక్రమంలో సమాజంలోని అందరి జీవితకాలం అభ్యాసాన్ని అర్థం చేసుకోవడం పై సెన్సిటివ్ కార్యక్రమం చేపట్టండి.

### డివిజనల్ అధికారులను ఆదేశించిన... తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
"ఉల్లాస" కార్యక్రమం లో భాగంగా ఆర్థిక , సామాజిక , విధి నిర్వహణలో, డిజిటల్ అభ్యాసం పై నిరక్షరాస్యత కలిగిన వారిలో అవగాహన పెంపొందించే దిశలో సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసాన్ని అర్థం చేసుకోవడం పై సెన్సిటివ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.గురువారం కలక్టరేట్ సమావేశ మందిరంలో వయోజన విద్యా, ఇతర అనుబంధ శాఖల అధికారులతో ఉల్లాస్ కార్యక్రమం పై తొలిసారి జిల్లా స్థాయి కమిటీ అధికారులతో వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా విధుల నిర్వహణా లో, ఆర్థిక, డిజిటల్ అభ్యాసం లో జిల్లాలోని ఆరు మండలాలు పరిధిలో నిరక్షరాస్యత కలిగిన 5,087 మందిని గుర్తించటం జరిగిందన్నారు.
రంగంపేట రాజానగరం బిక్కవోలు చాగల్లు పెరవలి నిడదవోలు మండలాల పరిధిలోనీ వారికి 200 గంటలు శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనర్స్ ద్వారా నవంబర్ 5 నుంచి 2025 మార్చి 15 వరకూ తేదీలను ఖరారు చేసినట్లు తెలిపారు. సంబంధిత నిరక్షరాస్యత కలిగిన వారినీ గుర్తించే బాధ్యత జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి చేపట్టవలసి ఉంటుందని పేర్కొన్నారు. డి ఆర్ డి ఎ, ఐ సి డి ఎస్, గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేసే సిబ్బంది నీ , స్వయం



సహాయక సంఘాల మహిళలనీ, వి వో లని కూడా గుర్తించి శిక్షణ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పది మందికి ఒక ట్రైనర్ అందుబాటులో ఉండేలా జిల్లా విద్యా అధికారి ఉపాధ్యాయుల ఎంపిక , , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సీఆర్పీలను మాస్టర్ ట్రైనర్ల గా గుర్తింపు చేపట్టాలని పేర్కొన్నారు. మూడు సంవత్సరాలు పాటు ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. టాటా గ్రూప్ ఆఫ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమానికి రూప కల్పన చేసినట్లు తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ లో కలెక్టర్ , పిడి డిఆర్డి ఏ, జిల్లా పంచాయతి అధికారి, జిల్లా విద్యా అధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి, గ్రామ వార్డు సచివాలయ అధికారి, సభ్యులుగా, జిల్లా వయోజన విద్య అధికారి సమన్వయ కర్త గా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం అమలుకు సమయపాలన నిర్దేసించడం జరిగిందని, జిల్లా కమిటీచే కన్వర్జెన్స్ మీటింగ్ లో కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేయడం జరగాలన్నారు. జిల్లా వయోజన విద్యా అధికారి పి.పోశయ్యా నాయుడు వయోజన విద్య తదుపరి సమన్వయ శాఖల ఆద్వర్యంలో 24.అక్టోబర్ 2024 వరకు సూచించిన ప్రొఫార్మాలో అభ్యాసకులు మరియు గ్రామ శిక్షకులు గుర్తింపు , అనుగుణంగా సర్వే మరియు నమోదు పూర్తి చెయ్యాల్సి ఉంటుందన్నారు. మండల స్థాయి కమిటీలో ఎంపీడీవో ఏపీ డిఆర్డిఏ సిడిపిఓ ఎంఈఓ ఏపీఓ (ఏ ఈ) లు ఉంటారని పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్స్ కి రాష్ట్ర స్థాయిలో 25 అక్టోబర్ 2024 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో గుర్తించిన మండల స్థాయి ట్రైనర్ లకి 29 అక్టోబర్ 2024 శిక్షణ, అనంతరం మండల స్థాయి శిక్షణ 2.నవంబర్ 2024 నిర్వహించాలని పేర్కొన్నారు. సర్వే లో గుర్తించిన వ్యక్తులకు గ్రామ స్థాయి లో 5.నవంబర్ 2024 నుండి 15 మార్చి 2025 వరకు అక్షరాస్యత తరగతులు నిర్వహించాలని తెలియ చేశారు. తదుపరి 200 గంటల శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి మార్చి, 2025 మూల్యాంకన పరీక్ష గ్రామ స్థాయిలో నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం విధుల్లో భాగస్వామ్యం అయిన వారికి సమయోచితంతో కూడిన పారితోషకం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా స్థాయి కమిటీ సభ్యులు పి డి ఎ డి ఎ ఎన్విబిఎస్ మూర్తి, ఐ సి డి ఎస్ పి డి కే కృష్ణకుమారి, డీఈవో కే వాసుదేవరావు, డి పి ఆర్ ఓ తరఫున ఎం లక్ష్మణా చార్యులు, డీఎస్డీవో పీ వీణాదేవి, ఇన్చార్జి జిల్లా పంచాయతీ అధికారి ఎమ్. నాగలత లు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ అధికారి బి. శ్రీనివాసరావు ఆకస్మిక మృతి బాధాకరం...

### సంతాప సభలో మాట్లాడిన జిల్లా కలెక్టర్. పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
జిల్లా పంచాయతి అధికారి బి. శ్రీనివాసరావు ఆకస్మిక మృతి ఎంతో బాధాకరం అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిపివొ శ్రీనివాస రావు మృతికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి, ఇతర జిల్లా అధికారులు, కలక్టరేట్ సిబ్బంది నివాళులు అర్పించారు. అంతకు ముందు డెల్టా హాస్పిటల్ కి వెళ్ళిన కలెక్టర్ ప్రశాంతి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కలక్టరేట్ లో నిర్వహించిన సంతాప సభలో కలెక్టర్ పి ప్రశాంతి తన సందేశంలో ఎంతో సౌమ్యుడు మంచితనం కలిగిన వ్యక్తిగా శ్రీనివాస రావు తగిన గుర్తింపు కలిగి ఉన్నారన్నారు. నిబద్ధత, అధికారిగా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించడం, ఉన్నతాధికారులు ఆదేశాలను అనుసరించి పనులు చేపట్టేందుకు ఎప్పుడూ ముందు ఉండే శ్రీనివాస్ మృతి వారి కుటుంబానికి, జిల్లాకు తీరని లోటని పేర్కొన్నారు. శ్రీనివాసరావు ఈ ఏడాది సెప్టెంబరు 30 వ తేదీన తూర్పు గోదావరి జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా బాధ్యతలను స్వీకరించడం జరిగింది.
గతంలో విశాఖపట్నం సమగ్ర శిక్ష, ఎడిషనల్ కోఆర్డి నేటర్ గా పని చేస్తూ, తూర్పు గోదావరి జిల్లాకు బదలీపై రావడం జరిగిందన్నారు. తొలుత 1999 వ సంవత్సరంలో ముమ్మిడివరంలో ఎంపి డిఓ గా ప్రభుత్వ సర్వీస్ లో జాయిన్ అవ్వడం జరిగిందనీ తెలిపారు. తదుపరి పెద్దాపురం ఎంపిడిఓ గా, విశాఖపట్నంలో జిల్లా పరిషత్ అకౌంట్స్ ఆఫీసర్ గా, డిప్యూటీ సీఈఓ గా, డ్వామా పిడి గా విశాఖపట్నంలో విధులు నిర్వహించి ఆయా పదవులకి వన్నె





తెచ్చిన వ్యక్తి శ్రీనివాసరావు అని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.
జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు మాట్లాడుతూ, నిన్న రాత్రి గుండె పోటుతో డెల్టా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం డి పివో మృతి చెందారన్నారు. కలెక్టరు, జాయింట్ కలెక్టర్, తాను, ఇతర అధికారులు హాస్పిటల్ కి వెళ్ళి నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, రాజమండ్రీ ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ , జిల్లా సహకార అధికారి ఆర్. శ్రీరాములు నాయుడు, సిపివో ఎల్. అప్పలకొండ పలువురు జిల్లా అధికారులు , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు తమ సంతాపాన్ని వ్యక్తం చేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘన నివాళి అర్పించారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం!

ప్రజాభూమి, రామచంద్రపురం
శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం1 గంటల వరకు రామచంద్రపురం మండలంలో 33/11కె.వి ఆర్ సి పి టౌన్ సబ్ స్టేషన్ లొ 11కేవి టౌన్ 2 ఫీడర్ మరియు టౌన్ వన్, 3,11కేవి ఓదూరు ఫీడర్,11కె.వి చెల్లూరు ఫీడర్ పరిదిలో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలుపుదలచేయునున్నట్లు రామచంద్రపురం డివిజల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.రత్నారావు తెలిపారు మెయిన్ రోడ్డు, రత్నంపేట , హౌసింగ్ బోర్డు, ముచ్చుమిల్లి ,లలిత నగర్,గవర్నమెంట్ హాస్పటల్ కాలేజ్, మోడరన్ కాలేజ్ ,రామకృష్ణ సెంటర్ ,బ్రాడీపేట, మార్కెట్ సెంటర్ , గవర్నమెంట్ హాస్పిటల్, గాంధీ హాస్పిటల్ ముచ్చిమిల్లి రోడ్డు కమ్మవారి సావరం, ఆర్ డి ఓ ఆఫీస్, కవల వారి సవరం మధ్యనగర్, చప్పిడి వారు సావరం, ఆదర్శ హాస్పిటల్, మార్కెట్ సెంటర్, ఆక్వా ఓదురు, నరసరావుపేట, చోడవరం నూకల మిల్లు వి ఎస్ ఎం కాలేజ్ ఆర్ డి ఓ ఆఫీస్ ముచ్చిమిల్ రోడ్ గుబ్బల వారి పేట స్టీల్ వాల్ పేట అంకం వారి వీధి మార్కెట్ సెంటర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని, రామచంద్రపురం డివిజన్, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

### ద్రాక్షారామంలోనూ విద్యుత్ సరఫరాకు అంతరాయం!

అలాగే శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 1 గంటవరకు ద్రాక్షారామం సెక్షన్లో లో 33 /11కె.వి ద్రాక్షారామం సబ్ స్టేషన్ లో 11కేవి దాక్షారామ టౌన్ 11కె.వి హసనబాద ఫీడర్ మరమ్మతులు నిమిత్తం మరియు ట్రీ ట్రైమింగ్స్ నిమిత్తము విద్యుత్ ని నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు కాగా ద్రాక్షారామ టౌన్ , అన్నయ్య పేట, వెంకటాయపాలెం, భీమేశ్వర టెంపుల్ ,హసనా బాధ, కందుల పాలెం గొల్లలచెరువు, త్రీమకోసుపాలెం తదితర ప్రాంతాల్లో రత్నాలరావు విద్యుత్ సరఫరా నిలిపివేయబడినని, చెప్పారు రామచంద్రపురం డివిజన్, వినియోగదారులు ఈవిషయంలో సహకరించాలని ఆయన కోరారు

## ఘనంగా కిర్లంపూడి ఎంపీపీ తోట రవి పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి కిర్లంపూడి
కేంద్రమైన కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట రవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు.ఎంపీడీవో బావిశెట్టి హరికృష్ణ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది కేక్ కట్ చేయించి ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఏపిఓ నాయుడు ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బంది,వెలుగు ఏపిఎం వేద కుమారి ఆధ్వర్యంలో సిసిలు, యానిమినేటర్లు తోట రవిచే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పుట్టినరోజు వేడుకల్లో జడ్పిటిసి తోట గాంధీ,జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలతారాంబాబు,సొసైటీ మాజీ చైర్మన్ చదలవాడ బాబి,మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, రాపేటి ప్రసాద్,టిడిపి నాయకులు



కాళ్ళ వెంకటేష్,గోడే బాల,గరగ గోవిందు,శృంగరాయునిపాలెం సర్పంచ్ పట్టు చంటిబాబు, మండలంలోని పలువురు టిడిపి నాయకులు,రవి అభిమానులు తోట రవిని కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 14.5 కేజీల గంజాయి స్వాధీనం- ఇద్దరు యువకుల పై కేసు నమోదు

ప్రజాభూమి గండేపల్లి .
మండల కేంద్రమైన గండేపల్లి గ్రామ శివారు లో జాతీయ రహదారి పై అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ముందస్తు సమాచారం తో గురువారం ఎస్ఐ శివనాగ బాబు తమ సిబ్బంది తో వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు 14.5 కేజీల గంజాయిని తరలిస్తున్న వారిని అదుపులో తీసుకున్నారు.వివరాలు మేరకు పల్నాడు జిల్లా చిలకలూరిపేట కేతావత్ స్వామి నాయక్ మామిళ్ళపల్లి బాల గణేష్, ఒడిశా ఏజెన్సీ ప్రాంతం నుండి ఎక్కువ రేటు అమ్మేందుకు చిలకలూరిపేటకు తరలిస్తుండగా డిఎస్ పి ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ పర్యవేక్షణలో ఎస్ఐ శివ నాగ బాబు సిబ్బందితో



పట్టుకున్నట్లు తెలిపారు.డిప్యూటీ తహసిల్దార్ దివ్యభారతి సమక్షంలో అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.వీటి విలువ సుమారు 72,500 ఉండవచ్చని తెలిపారు.

## బొర్రంపాలెం లో ఆభరణాలు చోరీ

ప్రజా భూమి గండేపల్లి
గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామంలో సుమారు లక్ష రూపాయిలు బంగారపు ఆభరణాలు,రూ.20 వేల నగదు చోరీకి గురైనట్లు ఎస్ఐ శివనాగ బాబు తెలిపారు.వివరాలు మేరకు గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన మంగిన వీరవెంకటేశ్వరరావు తన కుటుంబంతో ఉపాధి కొరకు హైదరాబాదులో ఉంటున్నారని, ఈనెల మొదటి వారంలో పెన్షన్ తీసుకునేందుకు హైదరాబాద్ నుంచి వచ్చి తిరిగి వెళ్లి పోయారు. గురువారం ఉదయం ఇంటి తాళాలు పగలు గొట్టి ఉండగా చుట్టుపక్కల గ్రామస్తులు చూసి వారికి సమాచారం ఇవ్వడంతో వారి బంధువైన బేరి వీరలక్ష్మి వచ్చి చూడగా బీరువాలో దాచిన సుమారు లక్ష రూపాయిలు విలువల గల ఆభరణాలు, దేవుడి గదిలో ఉన్న రూ.20వేలు నగదు చోరీకి గురైనట్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో గండేపల్లి ఎస్ఐ శివనాగ బాబు కు అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాభూమి


## ఎస్కేయూలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**- ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య బి. అనిత**



ప్రజాభూమి, అనంతపురము

శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను కన్వీనర్ ఆచార్య ఎం. ముని నారాయణప్ప ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్కే యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య బి. అనిత, విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ డా. ఇ. రమేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో కర్నూలు లోని కెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగుశాఖ సీనియర్ ఆచార్యులు డా. దండేబోయిన పార్వతీదేవి, అనంతపురము ఆకాశవాణి ఉన్నతశ్రేణి వ్యాఖ్యాత డాక్టర్ జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆదికవి మహర్షి వాల్మీకి జీవితం ఆయన దృక్పథం రామాయణ మహా కావ్యం రాయడానికి ప్రేరణ రామాయణ కావ్యంలో ఎలాంటి ధర్మాలను తీర్చిదిద్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఆచార్యులు భోధనేతర ఉద్యోగులు, పరిశోధక విద్యార్థులు విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పచ్చ కండువా కప్పుకున్న 60 కుటుంబాలు



ప్రజాభూమి,మడకశిర:

మడకశిర పట్టణం వైసీపీ పార్టీ కి చెందిన 60 కుటుంబాలు గురువారం టిడిపి పచ్చ కండువా కప్పుకున్నాయి. మడకశిర పట్టణం బాలాజీ నగర్ టిడిపి కార్యాలయం నందు టిడిపి ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి సారథ్యంలో రాజేష్, తలారి ఈశ్వరప్ప, నాగేంద్ర, రాము, జగన్, కార్తీక్, కిషోర్, హేమంత్, అరుణ, లావణ్య, గిరిజ, వనజ, లక్ష్మీ దేవమ్మ, అశ్వత అమ్మ, భాగ్యమ్మ తదితర వైసిపి పార్టీకి చెందిన 60 కుటుంబాలు టీడీపీ కండువా కప్పుకున్నారు. వీరిని పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి టిడిపి ఇన్చార్జ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి సారత్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలోకి చేరినట్లు పేర్కొన్నారు. అనంతరం మడకశిర టిడిపి ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం సాధ్యమని అందరం కలసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలన్నారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఏ కష్టమొచ్చినా అండగా ఉంటామని పార్టీలో సమస్యతో స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి రాజ్య పురస్కార్ క్యాంప్ నేటి నుండి ప్రారంభం.

**పులమతి పాఠశాల వేదికగా నిర్ణయించడం హర్షదాయకం.**

**ఐదు రోజులపాటు రమానందన్ విద్యార్థులకు అన్నదానం.**



ప్రజా భూమి,లేపాక్షి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో జరిగే తృతీయ సోపాన్, రాజ్య పురస్కార్ పరీక్షా క్యాంప్ నేటి నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానాచార్యులు గిరిధర్ తెలిపారు. జిల్లా చీఫ్ కమిషనర్, జిల్లా విద్యాశాఖ అధికారులు పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఈ కార్యక్రమానికి వేదికగా నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి నాగరాజు ఆర్గనైజింగ్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. దాదాపు 180 మంది స్కౌట్ విద్యార్థులు ఈ రాజ్య పురస్కారం కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. నేటినుండి ఐదు రోజులపాటు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాట్లను లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ రమానందన్ ఏర్పాటు చేసే విధంగా తమకు హామీ ఇచ్చినట్లు వాడు తెలిపారు. రమానందన్ గత ఎడాది ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నేటి వరకు పలు సామాజిక కార్యక్రమాలను చేపట్టారని వారు తెలిపారు.తాము చైర్మన్ ను అడిగిన వెంటనే ఐదు రోజులపాటు ఎన్సీసీ క్యాడేట్ల తో పాటు అధ్యాపక బృందానికి మూడు పూటల భోజనం వసతి కల్పించడం హర్షదాయకమని నిర్వాహకులు తెలిపారు

## పండమేటి వెంకటరమణ స్వామి నూతన ఆలయ కమిటీ ఎన్నిక

**-ఆలయ కమిటీ చైర్మన్గా చెడిపోతుల ఆంజనేయ వెంకటరాముడు ట బాలకృష్ణ**



ప్రజాభూమి, రాప్తాడు

మండల కేంద్రంలో వెలసిన పండమేటి వెంకటరమణ స్వామి దేవాలయం నూతన ఆలయ కమిటీ సభ్యులను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.ఆలయ కమిటీ చైర్మన్గా చెడిపోతుల ఆంజనేయ వెంకట రాముడు బాలకృష్ణ ,వైస్ చైర్మన్గా చిల్లర లక్ష్మయ్య ను ఎన్నుకొన్నారు . ఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లను గ్రామస్తులు ఘనంగా శాలువాలతో సత్కరించి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు . ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ వెంకటరమణ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని మళ్లీ ఆలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చి భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా దేవాలయంలో సౌకర్యాలు కలిగేలా చూస్తానని తెలిపారు దేవా లయం చుట్టుపక్కల ప్రశాంత వాతావరణం నెలకొనేలా ఆహ్లాద కరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాకే జయరాముడు, సాకే నారాయణస్వామి, చలపతి , పామెల్ల కోటి , దేవర శ్రీరాములు , రామకృష్ణ ,నాగభూషణ ,శివయ్య అనిల్ , ఆంజనేయులు , నాగరాజు , ఇటుకునల్లప్ప ఉప్పరపల్లి రాముడు , గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా ఉరుసు ఉత్సవాలు



ప్రజాభూమి హిందూపురంటౌన్

హిందూపురం పట్టణ సమీపంలో ఉన్న లేపాక్షి మండలం నాగేపల్లి వద్ద వెలసిన హజరత్ పీర్ భక్తర్ వలి ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి దర్గా కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు ముక్తియార్, శ్రీనివాసరెడ్డి ల ఆధ్వర్యంలో స్వామివారి గంధోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈ సందర్భంగా పెనుకొండ బాబయ్య స్వామి వంశస్థులు అబ్దుల్ రెహమాన్ సమక్షంలో భక్తిశ్రద్ధలతో గంధాన్ని కలుపుకుని స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు ముక్తియార్ మాట్లాడుతూ, ఇస్లామిక్ క్యాలెండర్ మేరకు ప్రతి సంవత్సరం గ్యార్మి నెలలో 11వ రోజున గంధోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఉత్సవానికి వచ్చే భక్తులకు, చుట్టుపక్కల గ్రామాల ప్రజల కోసం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు షరీఫ్, వెంకటరమణప్ప, సమీవుల్లా, నరసింహా, సందీప్, ఆదిరామారెడ్డి, కిష్టప్ప, బాబా జాన్, ఆహలే సున్నతుల్ జమాత్ అధ్యక్షులు మహబూబ్ దౌలతో పాటు పట్టణ,భక్తులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వం శ్రీకారం

ప్రజాభూమి,మడకశిర



గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర కుంచి ట్టిగా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప,మండల కన్వీనర్ దాసిరెడ్డి,టీఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి స్వామి పేర్కొన్నారు.బుధవారం రొళ్ల మండలం ఎం రాయపురం, హులీ కుంట గ్రామపంచాయతీలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో స్థానిక అధికారులతో పాటు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపేలా కార్యక్రమం ఉంటుందన్నారు.గ్రామాల్లో ఆర్థిక సమస్యలు ప్రణాళికలు రుపొం దించటం కోసం గ్రామ దర్శిని చేపట్టామన్నారు. అనంతరం గ్రామంలో సీసీ రోడకు,పలు అభివృది పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు.ఎంపీడీఓ ప్రసాద్,ఏపీఓ ఓబుళప్ప, పంచాయతి కార్యదర్శి శ్రీనాథ్,టీడీపీ నాయకులు సిద్ధగంగప్ప,కుమార్, ఈరన్న,రామకృష్ణ, రామచంద్ర,ఉగ్రగౌడ్, బాలకృష్ణ, ముదుపేగౌడ్, నారాయణప్ప,భరత్, క్రిష్టప్ప,రాజకుమార్, నాగరాజు,ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు

## కంచి సముద్రంలో సీసీ రోడ్డుకు భూమి పూజ.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని కంచి సముద్రం ఎస్సీ కాలనీలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణానికి టిడిపి నాయకులు భూమి పూజ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంచాయితీ ల అభివృద్ధిలో భాగంగా పల్లె పండుగ ప్రగతికి అండగా అనే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. అందులో భాగంగా మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ,జనసేన పార్టీ ,భారతీయ జనతా పార్టీ నాయకులు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ పార్క్ నాగరాజు, మండల కన్వీనర్ జయప్ప, సర్పంచ్ గంగాదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరామిరెడ్డి ,చంద్రశేఖర్ గౌడ్, శివమూర్తి ,మోహన్, లక్ష్మప్ప, తిప్పారెడ్డి ,బయనపల్లి రవి, రామాంజి ,ఆదినారాయణ దత్తు రెడ్డి లతోపాటు పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి -సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతీయాజ్

ప్రజాభూమి, హిందూపురంటౌన్



కేరళ రాష్ట్ర ప్రభుత్వ తరహాలో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై గురువారం ఇంతియాజ్ మాట్లాడుతూ, పదవీ స్వీకరణ సమయంలో రాజ్యాంగంపై ప్రమాణం చేస్తూ, రాజ్యాంగం ప్రజలకు కల్పించిన స్వేచ్ఛ, సమానత్వాలను, లౌకిక విధానాలను సమైక్యత, సమగ్రతలను, కాపాడుతామని ప్రమాణం చేశారని, కేంద్రం ప్రవేశపెట్టే వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు మద్దతు పలకడం లౌకిక రాజ్యాంగాన్ని, సమానత్వాన్ని సార్వభౌమత్వాన్ని, మతాల కులాల మధ్య ఐక్యతను, విఘ్నం కల్గించడమేనన్నారు. వక్ఫ్ బోర్డు ఆయా ఆస్తుల నిర్వహణ కమిటీల పర్యవేక్షణలో ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి వాటిపై వచ్చే ఆదాయాలను వినియోగించా లని ప్రభుత్వాన్ని కోరారు. వట్టి మాటలు కాదోయ్ గట్టిమేలు తలపెట్టవోయ్ అన్న గురజాడ సూక్తిని అప్పుడప్పుడు చంద్రబాబు నాయుడు నెమరేసుకోవాలని సూచించారు. వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయకపోతే ప్రజలను సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి చేసేలా మైనార్టీ లతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కేరళ రాష్ట్రం తరహాలోనే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా అసెంబ్లీలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతి రేకిస్తూ తీర్మానం చేయడం ద్వారా ఆంధ్ర రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తులను కాపాడినవారవుతారని, ముస్లిం మైనార్టీలు ఆందోళన పడకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## గుంతలమయమైన కంచిసముద్రం రహదారి

**భయాందోళనలో వాహన చోదకులు.**

ప్రజా భూమి, లేపాక్షి



:మండల కేంద్రమైన లేపాక్షి నుండి కంచి సముద్రం మీదుగా కర్ణాటక సరిహద్దు వరకు ఉన్న రహదారి ప్రాణాంతకంగా మారింది. మొదట్లోనే గుంతల మయంగా ఉన్న రహదారి కాస్త ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు చెరువును తలపిస్తోంది. ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థితి వాహన చోదకుల్లో నెలకొంది. ఈ విషయం అ రహదారి వెంట తిరిగే వాహన చోదకులకు కొత్తేమీ కాదు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెల్లినా వారికి చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం వాహన చోదకుల్లో అసహనం నెలకొంది. వివరాల్లోకి వస్తే లేపాక్షి నుండి కంచి సముద్రం మీదుగా కర్ణాటక సరిహద్దు వరకు దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరం ఉంది. ఈ రహదారి వెంట రోజు వందలాది వాహనాలు తిరుగుతున్నాయి. ఈ రహదారి దాదాపు పది సంవత్సరాల క్రితం వేయడం జరిగింది. నాటి నుండి నేటి వరకు ఆ రహదారి మరమ్మతులకు కూడా నోచుకోలేదు. చిన్న చిన్న గుంతలు కాస్త ఆ రహదారి పై పెద్ద పెద్ద గుంతలుగా తయారయ్యాయి. ఆ రహదారి వెంట జరిగిన రోడ్డు ప్రమాదాలు అనేకం ఉన్నాయి. రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రాణాలు కూడా విడిచారు .ఈ విషయంపై కంచి సముద్రం తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు, వాహన చోదకులు పలుపర్యాయాలు లేపాక్షిలో నిరసన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. పలుసార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టినా అధికారుల్లో మాత్రం ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రజలు కూడా పలు జాగ్రత్తలతో రహదారి వెంట వెళుతున్నారు. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి పూర్తిగా నీటిమయమైంది .ఆ రహదారిలో ఎక్కడ గుంతలు ఉన్నాయో వాహన చోదకులకు తెలియని పరిస్థితి నెలకొంది గత నాలుగు, ఐదు రోజుల్లోనే పలువురు ద్విచక్ర వాహనదారులు ఆ రహదారిలో ప్రమాదాలకు గురైనట్లు కంచి సముద్రం వాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా రోడ్లు భవనాల శాఖ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ రహదారిని నూతనంగా నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని కంచి సముద్రం గ్రామ వాసులతో పాటు ఆ రహదారి వెంట వెళ్లే వాహన చోదకులు కోరుతున్నారు ఈ విషయంపై ఆయా పార్టీల నాయకులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరుతున్నారు.

## రొళ్లలో కాలం చెల్లిన బ్యాళ్ళు గర్భవతులకు సరఫరా

ప్రజాభూమి,మడకశిర:



పేదలకు బియ్యంతో పాటు పంచదార,కందిపప్పు, పంపిణీ చేసే క్రమంలో కాలం చెల్లిన బ్యాళ్లను కొనసాగిస్తుండడంతో విమర్శలకు తావనిస్తోంది. మండల వ్యాప్తంగా బియ్యం దుకాణాలను తనిఖీ చేయడంలో అధికారులు విఫలం చెందారని ప్రజలు ఆరోపిస్తున్నారు.రొళ్ల మండల పరిధిలోని ఆవినకుంట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం కాలం చెల్లిన బ్యాళ్ళు సరఫరా చేస్తుండగా గుర్తించిన స్థానిక నాయకులు వెంటనే ఐసిడిఎస్ సూపర్వైజర్ సన్నమ్మకు, ఆర్ఐ మంజునాథ్ కు సమాచారాన్ని అందించి నిలుపుదల చేశారు. గత సంవత్సరం డిసెంబర్ నెల కు చెందిన కందిపప్పు డీలర్ దయానంద రేషన్ షాప్ ద్వారా అంగన్వాడి కార్యకర్తకు అందించినట్లు అంగన్వాడి కార్యకర్తలు పేర్కొన్నారు,చిన్నారులకు, బాలింతలకు,గర్భవతులకు రాష్ట్ర ప్రభుత్వం పౌష్టిక ఆహార లోపాన్ని నివారించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా కృషి అందిస్తున్న క్షేత్రస్థాయి పరిశీలన లోపం వల్లే ఇలా జరుగుతుందని ప్రజలు అధికారులపై ఆరోపిస్తున్నారు.కంది పప్పు డిసెంబర్ 2023 తేదీ నాటికి పూర్తి సరఫరా చేయాల్సిన కందిపప్పును గురువారం చిన్నారులకు, బాలింతలకు,గర్భవతులకు సరఫరా చేస్తుండగా గుర్తించిన స్థానిక నాయకులు వెంటనే అధికారులకు సమాచారం అందించడంతో ఐసిడి సూపర్వైజర్ రెవిన్యూ సిబ్బంది అక్కడికి చేరుకొని పరిశీలించారు. తదానంతరం సరఫరా చేసిన కందిపప్పు ను నిలిపివేస్తూ ఉన్నతాధికారులకు నివేదికను పంపినట్లు తెలిపారు.ఉన్నత అధికారులు దర్యాప్తు చేసి బాధితులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మరోవైపు కొన్ని బియ్యం దుకాణాల్లో డీలర్లు బియ్యంలో కోత విధిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు.కార్డు కు 1 కేజీ వరకు బియ్యం కోత విదిస్తున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. అలాగే దుకాణాల్లో తూనికలకు కాలం చెల్లిన కొనసాగిస్తుండటం విమర్శలకు తావిస్తుంది. కాలం చెల్లిన కాటాలను తూనికల కొలతలు శాఖ అధికారులు తనిఖీ చేసి సర్టిఫికెట్లు మంజూరు చేయాల్సి ఉంది.ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ దాసిరెడ్డి, మాజీ ఎంపీపీ కిష్టప్ప, నాయకులు దాసప్ప, హనుమంత నాయక్, మారన్న, బద్రి నాయక్, క్లస్టర్ ఇంచార్జ్ భరత్,తదితరులు పాల్గొన్నారు.

## .రాప్తాడు లో ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు

ప్రజాభూమి, రాప్తాడు

మండల కేంద్రంలోని వాల్మీకి సోదరులు ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలను గురు వారం నిర్వ హించారు ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడా లో ఉన్న వాల్మీకి విగ్ర హానికి పూల మాలలతో అలం కరించి పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు మాండ్లకోస్తే కేశవ, సాకే జయరాముడు, స్వర్ణక్కలు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణం రచించి శ్రీరాముని జీవితాన్ని అందరికీ తెలిసేలా చేశారని



వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు అదే విధంగా ప్రభుత్వాలు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో వాల్మీకి సంగం నాయకులు కార్యకర్తలు వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు .

## జాతీయ విద్యా విధానం - 2020 కి అనుగుణంగా ఉల్లాస్ కార్యక్రమం

**జిల్లాను 100% అక్షరాస్యత కలిగిన జిల్లాగా మార్చడమే ధ్యేయం.....**

**ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యతలపై దృష్టి సారించాలి....**

**.జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

ప్రజా భూమి,రాయచోటి,

జాతీయ విద్యా విధానం 2020 కి అను గుణంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లాను 100% అక్షరాస్యత కలిగిన జిల్లాగా మార్చడమే ధ్యేయమని ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యకులపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉల్లాస్ కార్యక్రమం పై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ....వయోజన విద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ఉల్లాస్ (సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసంపై అవగాహన) కార్యక్రమం పై వివిధ అంశాలను జిల్లా కలెక్టర్కు వివరించారు. జాతీయ విద్యా విధానం-2020 కి అనుగుణంగా దేశంలో 100% అక్షరాస్యతను సాధించేందుకు, తీసుకువచ్చిన కేంద్ర ప్రయోజత కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్వహించ బోతున్నా



యన్నారు. ఈ పథకం లేదా కార్య క్రమంలో సమాజం లోని వివిధ వృత్తులలో ఉన్న 15 సంవత్సరాల పైబడిన వయోజనులను దృష్టిలో పెట్టుకొని తీసుకు వచ్చిన కార్యక్రమం అన్నారు. ముఖ్యంగా ఎస్ హెచ్ జి లబ్ధిదారులు, ఆయాలు, వంట వండేవారు, వివిధ రకాల సహాయకులు, వివిధ కార్యాలయాల కాపల దారులు, తదితరులను అక్షరాస్యులుగా చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అన్నమయ్య జిల్లాను 100% అక్షరాస్యత కలిగిన జిల్లాగా మార్చే దిశగా... 13,767 మంది నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనబోయే వయోజనులందరికీ కేవలం చదవడం మరియు రాయడం మాత్రమే కాకుండా ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అక్షరాస్య తలపై కూడా దృష్టి పెట్టబోతున్నామన్నారు. ఆర్థిక అక్షరాస్యత పెరగడం ద్వారా ఎస్ హెచ్ జి లబ్ధిదారులు తీసుకునే నిర్ణయాలు మరింత అవగాహనతో కూడిన నిర్ణయాలుగా మారుతాయి అన్నారు. డిజిటల్ అక్షరాస్యత ద్వారా ఆర్థిక లావాదేవీలను ఇంటర్నెట్ సౌకర్యంతో త్వరగా చేసుకోగలుగుతారని, బ్యాంకులకు వెళ్లే అవసరం లేకుండా చేయ వచ్చున్నారు. కార్యక్రమానికి సంబంధించిన పాఠ్యప్రణాళిక పర్యవేక్షణ సిస్టం లను టీసీఎస్ సంస్థ ఎటువంటి లాభాపెక్ష లేకుండా ఉచితంగా ప్రభుత్వానికి అందించిందన్నారు. ఈ సందర్భంగా టీసీఎస్ సంస్థ చేస్తున్న సహాయానికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, కమిటీలోని వివిధ సభ్యులకు వివిధ సూచనలను చేశారు. పిడి డిఆర్డిఏ ని ఉద్దేశించి మాట్లాడుతూ..... గ్రామాలలో విద్యను అభ్యసించబోయే వారిని గుర్తించడానికి గ్రామ సహాయకులను ఎంపిక చేయాలని ఎంపిక చేసిన గ్రామ సహాయకులకు తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. పిడి ఐసిడిఎస్ ఉద్దేశించి మాట్లాడుతూ విద్యనభ్యసించే వారికి తరగతులను ఏర్పాటు చేసేందుకు అంగన్వాడీ కేంద్రాలను ప్రతిరోజు రెండు గంటల పాటు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలను వంట మనుషులను విద్యార్థులుగా పంపాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశించారు. ఈ సమావేశంలో పిడి డి ఆర్ డి ఏ సత్యనారాయణ, డిపిఓ బాలకృష్ణారెడ్డి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నిర్మూలన మనందరి బాధ్యత

ప్రజా భూమి,
రామచంద్రపురం




మానవ అక్రమ రవాణా నిర్మూలన మనందరి బాధ్యతని ఎంఈఓ లు మార్కొండయ్య నాయుడు, జయవేలు అన్నారు. గురువారం స్థానిక ఆర్సిపురం పోలీస్ స్టేషన్లో ఎన్జీవో ఆస్ట్రేలియా ఏ 21, ది మూమెంట్ ఇండియా ముంబై, సంస్థ, గ్రామ జ్యోతి సొసైటీ మదనపల్లి సంయుక్త సౌజన్యంతో సివిల్ సొసైటీ సంస్థ, సెంటర్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ (సి ఎస్ డి ) స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాసంశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా బానిసత్వ నిర్మూలన పోస్టర్లను ఎస్సై రామాంజనేయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా లేని సమాజాన్ని స్థాపించాలన్నారు. బానిసత్వాన్ని అంతచేసినప్పుడే ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించగలుగుతారని తెలియజేశారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి: ఏవో స్రవంతి

ప్రజా భూమి,
రామచంద్రపురం




రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని రామచంద్రపురం మండల వ్యవసాయ అధికారి శ్రీమతి స్రవంతి అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని సికె పల్లి పంచాయతీ సచివాలయంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి రైతులకు అందే పథకాల గురించి ఆమె వివరించారు. ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్, పంట ఈ క్రాపింగ్, పంట బీమా, పీఎం కిసాన్ పథకాలు గురించి పూర్తి వివరాలు తెలియపరిచారు. ప్రతి సచివాలయంలోనూ వ్యవసాయ కార్యకర్తలు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం బాదురు పశువైద్యాధికారి హేమ కుమార్ మాట్లాడుతూ పాడి రైతులకు ప్రభుత్వం నుంచి లభించే కట్టు టీకాలు, గర్భ కోసం వ్యాధుల నివారణ టీకాలు, వర్ష ప్రభావం వల్ల పశువుల మేతకు ఇబ్బంది కలిగితే ప్రభుత్వ అందించే విధానాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల మాస్టర్ ట్రైనర్ రంగయ్య ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, విధానాలను తెలియపరిచారు. ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు నీమాస్త్రం తయారీ విధానాన్ని తెలియపరచి, దానివల్ల పంటలకు కలిగే ప్రయోజనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వ్యవసాయ కార్యకర్తలు, ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలే ప్రధాన లక్ష్యం: డిసిహెచ్ఎస్ఆనందమూర్తి

ప్రజా భూమి,చంద్రగిరి:



నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తున్నట్లు డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనందమూర్తి తెలిపారు. సాధారణ తనిఖీ లలో భాగంగా స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ఏరియా ఆసుపత్రి) ను గురువారం ఆయన తనిఖీ చేశారు. అన్ని విభాగాలను తనిఖీ చేసిన ఆయన పారిశుద్ధ్యం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంతమంది రోగులు అడ్మిషన్ లో ఉన్నారు. ఓపీలు ఏ మేరకు వస్తున్నాయి. రోజువారి రక్త పరీక్షలు, శస్త్ర చికిత్సలు, నిర్వహణ వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డుల ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో సూపర్ డెంట్ డాక్టర్ అరుణ రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న వైద్య సేవలను వివరించారు.

# ఓటేరులో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యటన..!

## -వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజా భూమి, తిరుపతి రూరల్





గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు తిరుపతి రూరల్ మండలం ఓటేరు పంచాయతీ పరిధిలోని గంగిరెద్దుల కాలనీలోకి వరద నీరు చేరింది. సమాచారం తెలుసుకున్న తుడా మాజీ ఛైర్మన్, వైసీపీ యువ నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గురువారం సాయంత్రం పర్యటించారు. గుడిసెల్లో నివాసముంటున్న మహిళలను ఓదార్చారు. దినసరి కూలిలుగా జీవనం సాగించే అక్కడి వారందరూ గత మూడు రోజులుగా ఇంటి నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు. తినడానికి అవసరమైన బియ్యం, పప్పు, ఆయిల్, ఎర్రగడ్డలు, ఉల్లిగడ్డలు రవ్వ, శనగపిండి, మసాలా దినుసులతో కలిసి 14రకాల నిత్యావసర సరుకులను ప్రతి ఇంటికీ పంపిణీ చేశారు.

***నిరుపేదల ముఖాల్లో వెల్లివెరసిన ఆనందం..***

గంగిరెద్దులను ఆడిస్తూ దినసరి కూలీలుగా జీవనం సాగించే ఆ కాలనీ వాసులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి ఆకలి తీర్చడంతో అక్కడి మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. "అన్నం పెట్టే వారిని వదులుకున్నామని, అయినా మేము కష్టంలో ఉన్నామంటే పరుగెత్తుకుని వచ్చారంటూ పలువురు మహిళలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని పట్టుకుని కన్నీరు పెట్టుకుని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అనంతరం మోహిత్ రెడ్డి కాలనీలో పర్యటిస్తూ కష్టాల్లో ఉన్న వారికి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీ, వైస్ ఎంపీపీ మాదవ రెడ్డి, లింగేశ్వర నగర్ సర్పంచ్ కోటీశ్వరరెడ్డి, వైసీపీ నేతలు బత్తల సుబ్రమణ్యం, రాజు యాదవ్, గంగిరెడ్డి, నాగ భూషణం, ముదిరాజ్, కొత్తపాటి మునీశ్వరరెడ్డి, చెంచు మోహన్ యాదవ్ లతో పాటు మరికొంతమంది యువకులు పాల్గొన్నారు.

# జేబీ రమణకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శ..!

ప్రజాభూమి, తిరుపతి రూరల్



టీడీపీ నేత జేబీ రమణ తండ్రి మన్నెం కోటేశ్వరరావు బుధవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గురువారం రాత్రి శ్రీనివాసపురం పంచాయతీ పరిధిలోని జేబీ రమణ, జేబీ శ్రీనివాస్ ల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం ఆయన మరణానికి గల కారణాలు అడగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మోహిత్ రెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు కూడా వున్నారు.

# రామాయణం వంటి దివ్య గ్రంధాన్ని ఈ సమాజానికి అందించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి.

## -జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



భారత ఇతిహాసాలకు సంబంధించి ఆదికావ్యంగా చెప్పుకునే రామాయణ గ్రంథాన్ని ఈ సమాజానికి అందించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ఆదికవి వాల్మికి జయంతిని పురస్కరించుకుని గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పాల్గొని బీసీ సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. వాల్మీకి చిరకాలం తపస్సు ఫలితంగా స్వయం మహర్షి అయ్యారన్నారు. రామాయణం వంటి మహాకావ్యాన్ని ఈ సమాజానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ఆదికవి వాల్మీకి అని ఆయన కొనియాడారు. బోయవాడైనా ఒక సాధారణ మనిషి మహా ఋషిగా మరి రామాయణం వంటి దివ్యమైన గ్రంథాన్ని రచించిచడం గొప్ప విశేషమని మహర్షి వాల్మీకి జీవిన విధానాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా పెద్దాపురానికి చెందిన రచయిత్రి, గాయిని బి.నాగమణి పాడిన "విశిష్ట వాల్మీకి మహర్షికి– వందనం"..అంటూ పాడిన పాట ఆహుతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, కాకినాడ, పెద్దాపురం అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారులు ఎం.సుబ్బారావు, ఎన్. రాజేశ్వరి, బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, వెనకబడిన తరగతుల శాఖ సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ ప్రధానోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అండ్ గెట్ చీఫ్ కమిషనర్, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ అధ్యక్షావని జిల్లా పోర్టు అండ్ గైడ్స్ జిల్లా కమిటీ సమావేశం గురువారం జరిగింది.ఈ సమావేశంలో డి ఈ ఓ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో స్పోర్ట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేసి విద్యార్థులతో క్రమ శిక్షణ ఉత్తమ గుణగుణాలు పెంపొందించాలని సమాజానికి ఉత్తమ పౌరులు అందించాలని అన్నారు.అనంతరం సుమారు 40 మంది స్పోర్ట్ మాస్టర్లకు 40 మంది గైడ్ టీచర్లకు సర్టిఫికెట్స్ అందజేసారు.ఈ కార్యక్రమం జిల్లా సెక్రెటరీ ఎన్ వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శంషాద్ బేగం, జిల్లా జాయింట్ సెక్రటరీల వి. మాచరరావు, డివిఎస్ లక్ష్మి కుమారి, అసిస్టెంట్ ట్రైనింగ్ కమిషనర్లు నీలిమ, కే .సుబ్రహ్మణ్యం, శ్రీహరి రాజు, రాజేశ్వరి, పి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జడ్డంగి బ్యాంకు అఫ్ ఇండియాలో అందుబాటులో అన్ని రకాల సేవలు

## -డిప్యూటీ జోనల్ మేనెజర్ సీతారామ్

ప్రజా భూమి రాజవొమ్మంగి



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజువమ్మంగి మండలం జడ్డంగి లో ఉన్న బ్యాంక్ అఫ్ ఇండియా శాఖలో కస్టమర్ దేవుళ్ళకు గురువారం నుండి అన్ని రకాల రుణాలు ,సేవలు అందుబాటులో ఉంటాయని విశాఖపట్నం డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్.సీతారామ్ మీడియాకి తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగిలో బ్యాంకు అఫ్ ఇండియా శాఖ నూతన భవనాన్ని ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జోనల్ మేనేజర్ కె.శ్రీనివాస్ కృషితో బ్యాంకుకి అన్ని రకాల సదుపాయాలు త్వరగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.నేటి నుండి జడ్డంగి శాఖలో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంటాయని వినియోగదారులు సద్వి నియోగం చేసికోవాలని కోరారు. అలాగే నూతనంగా మద్యం లైసెన్సులు పొందిన వారికి 10 శాతం మార్జిన్ మనీతో బ్యాంకు గ్యారంటీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.10 రూపాయల నాణెంలు చలామణిలో ఉన్నాయని,దుష్ప్రచారం నమ్మవద్దని కోరారు.బ్రాంచ్ ముందుంజలో నడవడానికి కృషి చేస్తున్న మేనేజర్ కొప్పిశెట్టి అరుణ్ కుమార్ మరియు సిబ్బందిని అయన అభినందించారు.దేశంలో ఉన్న 69 జోన్లలో విశాఖపట్నం జోన్ ప్రథమ స్థానంలో ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ సెక్యూరిటీ ఆఫీసర్ జగదీషుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కాకినాడ నుండి పంచారామ స్పెషల్.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ ఆర్టీసీ డిపో నుండి కార్తీకమాసం సందర్భంగా పంచరామ క్షేత్రం దర్శనం స్పెషల్ బస్సులు నడుపనున్నామని డిపో మేనేజర్ మనోహర్ వెల్లడించారు. గురువారం సాయంత్రం పంచారామ స్పెషల్ కరపత్రాలను ఆవిష్కరించారు. డిపో నుండి ఒకేరోజు అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారమ, సామర్లకోట పంచారామ క్షేత్రాలు దర్శించవచ్చని అన్నారు. ఎక్స్ప్రెస్ రూ.910 అల్ట్రా డీలక్స్ రూ.1120%ఎ%,సూపర్ డీలక్స్ రూ.1160 టిక్కెట్ ధరగా నిర్ణయించామని తెలిపారు. అలాగే శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం అదేవిధంగా వివిధ పుణ్యక్షేత్రాలకు భక్తులు ఆర్టీసీ నుండి బస్సులో అద్దెకి ఇవ్వనన్నట్లు ఆర్టిసి కాకినాడ డిపో మేనేజర్ మనోహర్ అన్నారు. ఇతర సమాచారం కోసం డిపో కార్యాలయం ను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మనోహర్ అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ ఎస్ఎమ్ శ్రీనివాసరావు పిఆర్ఓ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

ప్రజా భూమి,హిందూపురం టౌన్

భారతదేశం గొప్పతనాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తులను స్మరించుకోవాలని,వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో గర్వకారణమని, ఇంతటి మహత్తర కార్యక్రమం వాల్మీకులు దేశమంతా జరుపుకోవడం ఎంతో గొప్ప విషయని వక్తలు పేర్కొన్నారు. గురువారం హిందూపురం పట్టణంలోని వాల్మీకి కళ్యాణమండపంలో వాల్మీకి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,

వాల్మీకి మహర్షి లాంటి మహోన్నత వ్యక్తి యొక్క జీవితం,రచనలు, కావ్యాలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. రామాయణం ద్వారా ఇతిహాస గ్రంథాన్ని రచించి ధర్మాన్ని చాటి చెప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షియని, వారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా వాల్మీకులు తొలుత వాల్మీకి సర్కిల్ లో వున్న విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న మార్కెట్ నుండి జ్యోతులతో బయలు దేరిన మహిళలు వాల్మీకి విగ్రహం గూండా వాల్మీకి కళ్యాణ మంటపం వరకు జ్యోతుల ర్యాలీ కొనసాగింది. అక్కడ ఏర్పాటు చేసిన విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాల్మీకి నాయకులు ఆకుల సూరి, రమేష్ కుమార్, న్యాయవాది శివశంకర్ , విశ్రాంతి ఎస్ఐ లోకేష్, టిడిపి నాయకులు బేవినహళ్లి ఆనంద్ కుమార్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పోలీసులను అభినందించిన బీజేవైఎం నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన అత్తా కోడలి పై సామూహిక అత్యాచార కేసును త్వరితగతిన ఛేదించడంలో కృషిచేసిన పోలీసులను గురువారం భారతీయ యువమోర్చా ఆధ్వర్యంలో అభినందించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి మాట్లాడుతూ, చిలమత్తూరు మండలంలో ఇటీవల అత్తా కోడలు అత్యాచారం కేసులో పోలీసు చాకచక్యంగా వ్యవహరించి ఘటన జరిగిన 48 గంటల లోపే నిందితులను పట్టుకొని ప్రజలకు పోలీస్ శాఖపై దృఢమైన విశ్వాసం కలిగించారన్నారు. తద్వారా హిందూపురం పోలీస్ పనితీరు యావత్ రాష్ట్రానికి తెలియజేసి ప్రజల చేత మన్ననలు పొందుతున్నారని జిల్లా ఎస్పీ రత్న, హిందూపురం డిఎస్ పి మహేష్,కేసు దర్యాప్తు విషయంలో కష్టపడి పని చేసిన హిందూపురం వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు,టూ టౌన్ సిఐ అబ్దుల్ కరీ, రూరల్ సిఐలు జనార్ధన్, ఆంజనేయులు తదితర పోలీస్ సిబ్బందికి బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు యర్రమంచి మారుతి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సునీల్, యువ మోర్చా నాయకులు రవి, తేజ, కీర్తన్, కదిరప్ప, మధు, రాఘవ, వినయ్, సాయి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెకు పండగొచ్చింది.. రోడ్లకు మహర్దశ వచ్చింది

## -రాప్తాడు నియోజకవర్గంలో సందడిగా పల్లె పండుగ

## -ప్రతి గ్రామానికి రోడ్లు వేస్తాం.. ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రజాభూమి, రాప్తాడు



మీ గ్రామాల్లో ఏ పని చేయాలన్నది మీరే నిర్ణయించుకోండి.. ప్రతి గ్రామానికి రోడ్లు వేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గురువారం ఆమె రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లి, పుల్లలరేవు గ్రామాల్లో పర్యటించారు. ముందుగా గొందిరెడ్డిపల్లి గ్రామానికి వచ్చిన సునీతకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. గొందిరెడ్డిపల్లి పంచాయతీ కేంద్రంలో 14.50లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు భూమిపూజ చేశారు. అలాగే లక్ష రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన హై మాస్ లైట్లను కూడా ప్రారంభించారు. ఆతర్వాత పుల్లలరేవు గ్రామంలో కూడా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్ని నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 20.50లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు, 6.90లక్షలతో మూడు గోకులం షెడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జయంతి రోజున గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరగడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో రాప్తాడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి కనిపించిందన్నారు. కానీ గత ఐదేళ్లలో గ్రామాలు సమస్యల వలయంలోకి వెళ్లాయన్నారు. కనీసం చిన్న డ్రైనేజీ సమస్య కూడా తీర్చిన పాపాన పోలేదన్నారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాతనే గ్రామాల్లో అభివృద్ధి మొదలైందన్నారు. ముఖ్యంగా ఈ ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, ప్రధాన రహదారి సమస్య లేకుండా చేస్తామన్నారు. గ్రామస్థులతా ఐక్యంగా ఉండి.. మీ గ్రామంలో ఏ పనులు చేపట్టాలన్నది నిర్ణయించుకోవాలన్నారు. ప్రస్తుతం రాప్తాడుకు 25కోట్ల రూపాయలు వచ్చాయని.. ఈ పనులు పూర్తయ్యాక మరిన్ని నిధులు వస్తాయన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, అలాగే పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు వంటివి ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా.. వాటిన్నింటినీ పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని సునీత స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా ఇన్చార్జ్ ధర్మవరం మురళి , ఎంపీడీవో విజయలక్ష్మి తాసిల్దారు విజయ కుమారి సర్పంచ సీనయ్య , ఎంపీటీసీ జాఫర్ మండల కన్వీనర్ పంపుకుండప్ప మాజీ ఎంపీటీసీ సాయినాథ్ ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్ని శాఖల మండల అధికారులు , ఫీల్డ్ అసిస్టెంట్ లో స్టోర్ డీలర్లు , తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బి.సి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి

**లక్కిరెడ్డిపల్లె, ప్రజా భూమి**



లక్కిరెడ్డిపల్లిలో గురువారం ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని బి .సి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని కారణజన్ముడని అందరివాడని అన్నారు. వాల్మీకి రచించిన రామాయణంలో కుటుంబ విలువలను భార్యా భర్తల అనురాగాలను అన్నదమ్ముల ఆప్యాయతలను, రామ రాజ్య పాలనను సీతా రామ లక్ష్మణుల కు సంబంధించిన జీవిత విశేషాలను చాలా చక్కగా వివరించి అందరికి ఆదర్శమూర్తి అయ్యారు అన్నారు. ఆధ్యాత్మిక వేత్త ఆది శ్రీ నూకల రవీంద్ర మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి ప్రాంతంలోశ్రీ వాల్మీకిమహర్షి నిత్య అన్నదాన ధ్యాన, ఆశ్రమం ఏర్పాటు చేయడానికి అందరం కృషిచేయాలి అన్నారు. ప్రతిఒక్కరు వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోని యువత సన్మార్గంలో పయనిచాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘ నాయకులు,మద్దుల రామచంద్రయ్య, కృష్ణయ్య,విశ్రాంత ఉపాధ్యాయులు, సుబ్రహ్మణ్యం ఆదికేశవులు పి. వి. రమణయ్య, (గురుస్వామి ) బసయ్య,రెడ్డెన్న పురుషోత్తం, జయచంద్రనాయుడు, శ్రీరాములు,మొదలగువారు పాల్గొనారు.

# తాగునీరు,వీధి దీపాల సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అహోబిలాపురం,సీయోనుపురంలో ప్రజలు నీళ్ళు,వీధిదీపా ల సమస్యతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ ప్రజలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డికి సమస్యను తెలియ జేశారు. వెంటనే ఆయన స్పందించి సంబంధిత అధికారుల తో చరవాణిలో మాట్లాడి వారి సమస్యను తెలియ జేసి,వెంటనే కాలనీలలో నీటి సమస్య,వీధి దీపాల సమస్యను పరిష్కరింపచేయాలని సంబంధిత అధికారులను కోరారు.

# నదీ పరివాహ ప్రాంతాల్లో ఉన్న లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయండి

## మండల తాసిల్దార్

**ప్రజా భూమి ఒంటిమిట్ట**



గత మూడు రోజులుగా తుఫాన్ కారణంగా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పెన్నా నదిలో నీటిమట్టం పెరుగుతుందని సిద్ధవటం మండల లోతట్టు పల్లె ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని గురువారం తన కార్యాలయంలో సిద్ధవటం మండల తాసిల్దార్ మురాద్వావలీ రెవిన్యూ సిబ్బందికి తెలియజేశారు జంగాలపల్లె గాండ్లపాలెం ఆకుల వీధి వంతాటి పల్లె ఎస్ రాజంపేట జ్యోతి వెంకటాయపల్లె తదితర పల్లె ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన సూచించారు వర్షాల కారణంగా గ్రామాల్లో అపరిశుభ్రత లేకుండా చూడాలని పల్లె ప్రాంతాల్లో వర్షాల కారణంగా ఉన్న అపరిశుభ్రత ప్రాంతాలను గుర్తించి గ్రామ సర్పంచ్ సహకారంతో పూర్తిగా తొలగించాలని పల్లె ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ ప్రసాద్ వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# సూపర్ 6 హామీలకు దిక్కు లేదు గానీ సూపర్ 6 పాలసీలట! ఇంటికో పారిశ్రామిక వేత్తనా లేక ఇంటికో త్రాగుబోతునా!

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**ప్రజాభూమి, కడప**



అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుంది చంద్ర బాబు ప్రభుత్వ వైఖరి. ఉట్టి కెక్క లేనమ్మ స్వర్గానికి ఎగురుతా అన్నట్లుంది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ 6 హామీలకు దిక్కు లేదు గానీ సూపర్ 6 పాలసీలు అమలు చేస్తారట,రు 30 లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తారట,20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తారట,ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేస్తారట, చెవిలో పూలు పెట్టుకొని మనం నమ్మాలట!, గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ 6 హామీలలో సామాజిక ఫించన్ల పంపిణీ హామీ మాత్రమే అమలవుతోంది,మిగిలిన 5 హామీలు అమలు కావడం లేదు. అవి 1.నిరుద్యోగ భృతి. 2.తల్లికి వందనం. 3.అన్నదాత సుఖీభవ. 4.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు,.19- 59 సంవత్సరాల వయసు గల మహిళలకు నెలకు రు1500. 5.బీసీ,యస్సీ, ఎస్టీ,ముస్లిం మైనార్టీలకు 50 ఏండ్లకే ఫించన్. అవి అమలు కాకుండానే ఇప్పుడు సూపర్ 6 పాలసీలట, 20 లక్షల ఉద్యోగాలట. ఎవరిని నమ్మించడానికి ఈ పిట్టల దొర ప్రసంగాలు?,ఒక్కో ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేస్తారట!ఒక్కో ఇంటికి ఒక త్రాగుబోతును తయారు చేయకుంటే అదే పదివేలు. ఇప్పటికైనా పిట్టల దొర యెచ్చులు మాని సూపర్ 6 హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

# ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు.

**ప్రజా భూమి ,లేపాక్షి**



మండల కేంద్రమైన లేపాక్షిలో మహాకవి వాల్మీకి జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మండల కేంద్రమైన లేపాక్షిలో కోనేరు సమీపంలోని వాల్మీకి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి వాల్మీకి సోదరులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి ప్రపంచ మేధావులు మెచ్చుకునే విధంగా రామాయణాన్ని సంస్కృతంలో రచించడం జరిగిందన్నారు. నాటి సమాజంలో జరుగుతున్న, జరిగిన విషయాలను కంటికి కట్టినట్లు రామచరితను రచించడం వాల్మీకి మహర్షికి సాధ్యమైందన్నారు. ఓ వేటగాడు మహర్షిగా మారిన విధానాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం నేటి యువతకు ఎంతైనా ఉన్నదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి పెద్దలు హనుమంతప్ప, మూర్తి ,రాము, అనిల్, సూరి, బిజెపి మండల అధ్యక్షులు నరసింహామూర్తి లతోపాటు నవీన్ కుమార్, అనిల్ కుమార్, రాజు ,విజయ్ కుమార్, జయచంద్ర ,డాన్ సూరి ,రాజు లతోపాటు బీసీ కాలనీకి చెందిన వాల్మీకి సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పులివెందుల లో ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### జయంతి వేడుకల్లో పాల్గొన్న ఇంచార్జ్, చైర్మన్ లు

**ప్రజాభూమి పులివెందుల టౌన్**



పులివెందుల పట్టణంలో మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని గురువారం వాల్మీకి సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి విగ్రహాన్ని అంబకపల్లి నారాయణస్వామి సొంత నిధులతో తెప్పించారు. ఈ వాల్మీకి విగ్రహాన్ని రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో కదిరి రోడ్డులో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వాల్మీకి సోదరులు నిర్వహించారు. అలాగే వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు హాజరై వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణాన్ని రచించిన వాల్మీకిని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకుని రుణపడి ఉండాలన్నారు. రామాయణం సామాజిక నీతిని బోధి స్తోందని, భారతం లౌక్యం నేర్పిస్తుందన్నారు. వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలతో ఏడు కాండములతో మానవాళికి అద్భుతమైన రామాయణ వ్యాఖ్యాన్ని అందించారన్నారు. గత ప్రభుత్వం వాల్మీకుల కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్, డైరెక్టర్ లను నియమించి వారిని సంక్షేమానికి కృషి చేసిందన్నారు. అనంతరం తెల్లవారుజాము నుంచి మున్సి పాలిటీ పరిధిలోని వాల్మీకులు విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి కాయ ,కర్పూరాలను సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయ కులు అంబకపల్లె నారాయణస్వామి, అంబకపల్లె బాలుడు, మేకల విశ్వనాథ్ , దాసరి చంద్రమౌళి, రామాంజనేయులు, దాసరి శేఖర్, నాగరాజు ఆదినారాయణ, రమేష్,యస్ నాగరాజు, మల్లికార్జున, వెంగముని, కుమార్ పాల్గొన్నారు.

# వైభవంగా ఒంటిమిట్ట కోదండ రాముడి పౌర్ణమి కళ్యాణం

**ప్రజాభూమి ఒంటిమిట్ట:**



ఏకశిలా నగరంగా పిలవబడే శ్రీ ఒంటిమిట్ట కోదండ రామాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణలు మంగళ వాయిద్యాలు నడుమ గురువారం నాడు పౌర్ణమి సందర్భంగా సీతారాముల కళ్యాణం వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు ఆలయ పర్యవేశవులు టిటిడి అధికారుల సన్నిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో సీతమ్మ, రాములవారికి పట్టు వస్త్రాలు పుష్ప మాలికలు బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు అర్చకులు ముందుగా భగవత్ అనుజ్ఞ,విశ్వసేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీత ధారణ,మధుపర్కం వస్త్ర సమర్పణ, కన్యాదానం జీలకర్ర బెల్లం,పూజలను శాస్త్రవేత్తగా నిర్వహించారు పౌర్ణమి వేల జరిగే జానకిరాముల పరిణయాన్ని కనులారా తిలకించేందుకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు నాయన నందకరంగా జరిగిన ఈకళ్యాణోత్సవాన్ని చూసి రామభక్తులు ఆధ్యాత్మిక అనుభూతి పొందారు,కళ్యాణం తిలకించేందుకు వచ్చిన మహిళ భక్తులకు సీత అమ్మవారి జాకెట్టు కంకణాలను అందజేశారు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు కార్యక్రమంలో టిటిడి పర్యవేక్షణ అధికారులు సిబ్బంది భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# పల్లె పండుగ వారోత్సవాలు

**లక్కి రెడ్డి పల్లి, ప్రజా భూమి**



లక్కిరెడ్డిపల్లి మండలంలోని చౌటపల్లి పంచాయతి కొత్తపల్లి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ...పల్లెల్లో అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు. ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మీ ప్రసన్న, కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డయ్య మరియు ఉపాధి జై. ఈ. వెంకట చలపతి, సుబ్రహ్మణ్యం, గురు స్వామి , ప్రతాప్ రెడ్డి, ఆదిమూలం వేమయ్య, కావలి ఆంజనేయులు, వెంకటకృష్ణ, చెల్లు శ్రీనివాస్ యాదవ్( కువైట్) శివశంకర్, ఆదిమూలం రెడ్డి శేఖర్, దండే రామచంద్ర, కుర్ర సునీల్, గిరి, శ్రీనివాసులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆంజనేయులు నాయక్, పంచాయతీ సెక్రటరీ మధుసూదన్, నాగరాజు, రెడ్డి ప్రసాద్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి ఆది కవి- రామాయణం ఆది కావ్యం

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**ప్రజాభూమి, వేంపల్లె**



వాల్మీకి మహర్షి జయంతిని గురువారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి మాట్లాడుతూ ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి పరమ పవిత్రమైన రోజని,మహా కవి వాల్మీకి మహర్షి పుట్టిన రోజని అన్నారు. కవులు కారణ జన్ములు. అటువంటి కవులలో ఆది కవి వాల్మీకి. భారతీయ వాంగ్మయం లో రామాయణం ఆది కావ్యం. సంస్కృత రామాయణాన్ని 24 వేల శ్లోకాలతో వాల్మీకి మహర్షి రచించారు. భారతీయ సమాజానికి రామాయణం నిత్య దిక్సూచి. ఇండోనేషియా,థాయ్ లాండ్, కంబోడియా,మలేషియా,వియత్నాం, లావోస్ తదితర దేశాలలో కూడా రామాయణం ప్రభావం విశేషంగా వుంది. వాల్మీకి కవి మాత్రమే కాదు. ఆయన వేదాంతి,దార్శనికుడు, సంస్కర్త,మార్గ దర్శి కూడా. ఆయన తన రామాయణ కావ్యం ద్వారా ఆదర్శ మానవుడు ఎలా వుండాలి, భార్యా భర్తల మధ్య,తండ్రి కొడుకుల మధ్య,అన్నతమ్ముల మధ్య,ప్రభువు సేవకుల మధ్య అనుబంధం ఎలా వుండాలి, కార్య సాధకుడు ఎలా వుండాలి అని సమాజానికి అర్థమయ్యే విధంగా తెలియజేశాడు. వాల్మీకి జయంతి నీ రాష్ట్ర పండుగగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయం. వాల్మీకి మహర్షి సందేశాలు సార్వ జనీనం, సార్వ కాలీనం,సార్వ ప్రాంతీయం. ఆయన జీవితం ప్రతి మానవునికి ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకం,మార్గదర్శకం అని తులసి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,వినయ్,సుబ్బ రాయుడు, వేమ నాగరాజా, వేమయ్య, నాగ రాజు, వెంకటేష్,మాష్,బద్రి ,రవి, మదార్,తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు లైసెన్సు తప్పనిసరి- ఎస్సై తిరుపాల్ నాయక్

**ప్రజాభూమి, వేంపల్లె**



వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని ఎస్సై తిరుపాల్ నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని కడప రోడ్డు, హనుమాన్ జంక్షన్ సర్కిల్, తదితర ప్రాంతాలలో వాహనాలను సిబ్బందితో కలసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన లైసెన్సులు బండిలో ఉండాలన్నారు. కార్ డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ వైన్స్ ను ప్రారంభించిన టిడిపి ఇంచార్జ్ మారెడ్డి జోగిరెడ్డి



**ప్రజాభూమి, పులివెందుల**

పులివెందుల పట్టణంలోని బెస్ట్ బేకరీ ఎదురుగా గురువారం టిడిపి నాయకుడు అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి నూతన విజయ్ వైన్స్ ను సింహాద్రిపురం మండల టిడిపి ఇన్చార్జి మా రెడ్డి జోగిరెడ్డి, రఘునాథ్ రెడ్డి లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రీత్యా నాణ్యమైన మందును ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం కన్నా మద్యం తక్కువ ధరకే అమ్మడం జరుగుతుందన్నారు. దుకాణ యజమానులు మద్యం ప్రియులను ఆప్యాయంగా పలకరించి వారి మన్ననలు పొంది వ్యాపారాభి వృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్థసారధి రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, అన్నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ మంత్రి సవితను కలిసిన టిడిపి నేతలు



**ప్రజాభూమి, వేంపల్లె**

కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి సవితను వేంపల్లెకు చెందిన టిడిపి నేతలు కలిసి అభినందనలు తెలిపారు. గురువారం విజయవాడ లోని సచివాలయంలో కడప ఇన్ ఛార్జ్ మంత్రినైనా బిసి సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి, సవితను కడప పార్లమెంటు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు మూడే రాజా నాయక్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుక్కేగణేష్ నాయక్, వేంపల్లె మండల క్లస్టర్ ఇంచార్జ్ మల్లంగి సుధాకర్ రెడ్డిలు కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. కడప జిల్లాకు ఇంచార్జ్ మంత్రిగా రావడం సంతోషంగా ఉందన్నారు.

# పరవళ్ళు తొక్కుతున్న పెన్నమ్మ

## పెన్నాలో నీటిమట్టం పెరుగుదల సిద్ధవటం ఎస్ఐ చిరంజీవి

### పెన్నా నది పరివాహ ప్రాంతాల ప్రదేశాలకు ఎవరు వెళ్ళవద్దని హెచ్చరిక జారీ

**ప్రజా భూమి ఒంటిమిట్ట**

సిద్ధవటం పెన్నా నిధిలో తుఫాన్ కారణంగా గత మూడు రోజుల నుండి ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షాల కారణంగా పెన్నా నదికి భారీగా వరదనీరు చేరుకుంది లోకాజ్వే పూర్తిగా నీటిమట్టం అయిపోయింది మండల యంత్రాంగం లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు పెన్నా నది నందు నీటిమట్టం పెరగడంతో పరిసర ప్రాంతాలకు ఎవరు వెళ్లవద్దని సిద్ధవటం మండల ఎస్సై చిరంజీవి హెచ్చరిక జారీ చేశారు లోకాజ్వే వద్ద వరద నీరు వేగంగా ప్రవహిస్తూ ఉందని ఆ ప్రాంతాల వద్దకు ఎవరు వెళ్లవద్దని తెలియజేశారు కొత్త వ్యక్తులు ఎవరైనా పెన్నా పరిసర ప్రాంతాల్లో ఉంటే సమాచారం తెలపాలని ఆయన అన్నారు.



# ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి

ప్రజాభూమి, తాడిపత్రి



భారతీయుల పవిత్ర గ్రంథం రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీరామ భక్త మండలి ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చల్లా సుబ్బారాయుడు సర్కిల్ లోని వాల్మీకి మహర్షి విగ్రహానికి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, శ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నిచ్చెనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి శ్రీరాముచంద్రునికి గొప్ప భక్తునిగా, సమకాలికునిగా పరిగణించబడ్డారని తెలిపారు. మానవుని ఉన్నతమైన, సన్మార్గ జీవన విధానానికి, మన సాంస్కృతిక జీవన అన్వేషణకు మార్గంగా, పరమ పవిత్రమైన రామాయణ మహా కావ్యం నిలుస్తుందన్నారు. అటువంటి గొప్ప రామాయణ మహా కావ్యాన్ని 23వేల శ్లోకాలు 7 కావ్యాలు 4లక్షల 80వేల పదాలతో రచించినారని తెలిపారు. భారదేశంలో సంస్కృతిక సాహిత్యంలో వాల్మీకి మహర్షి ప్రథమునిగా, అదికవిగా పేరుగాంచారని తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీ రామ భక్త మండలి సభ్యులు రామాంజనేయులు,గంగాధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరం

**- ముఖ్య అతిథి జిల్లా ఎస్పీ పి.జగదీష్ - డీపీవోలో ఘనంగా వాల్మీకి జయంతి**

ప్రజాభూమి, అనంతపురము



వాల్మీకి మహర్షి చేసిన బోధనలు ఇప్పటి సమాజానికి చాలా అవసరమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అన్నారు. తండ్రీ కొడుకుల బంధం, అన్నదమ్ముల అనుబంధం, భార్యాభర్తల అనురాగాలను వాల్మీకి మహర్షి రామాయణంలో వర్ణించిన తీరు అద్వితీయమని పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. రామాయణం శ్రీరాముల వారి చరిత్రను తెలియజేయడంతో పాటు పరిపూర్ణమైన మానవ జీవితానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆయన ఆదర్శాలను మార్గదర్శకాలుగా చేసుకుని జీవిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ జి.మునిరాజ, ఎస్బీ సి.ఐ లు ధరణీ కిశోర్, క్రాంతికుమార్, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, మధు, జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ శంకర్, సూపరింటెండెంట్లు ప్రసాద్, సావిత్రమ్మ, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీసభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-100% ట్రేడ్ లైసెన్సులు జారీ చేయాలి -సచివాలయాల్లోనే జనన, మరణ, వివాహ ధ్రువీకరణ**

ప్రజాభూమి,హిందూపురం టౌన్



వార్డు స్థాయి నుండి పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు ఆదేశించారు. పారిశుద్ధ్యం మెరుగులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం తన చాంబర్లో కమిషనర్ డిఈతో కలిసి పారిశుద్ధ్య కార్యదర్శులు, శానిటరీ ఇన్స్ పెక్టర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వార్డులు వారీగా పారిశుద్ధ్యం వివరాలను కార్యదర్శులతో అడిగి తెలుసుకున్నారు. అంతరం ఆయన మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్యదర్శులు ప్రతి రోజూ విధిగా మస్టర్ సందర్శించి హాజరైన కార్మికుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అదే విధంగా వంద శాతం ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేయాలన్నారు. ముఖ్యంగా ఇప్పటివరకు ట్రేడ్ లైసెన్సులు విధించని వాణిజ్య సముదాయాలను గుర్తించి వారికి లైసెన్సులు మంజూరు చేయాలన్నారు. అలాగే వార్డు పరిధిలో ఇంటి పన్నుల వసూళ్లపై కూడా ప్రత్యేక దృష్టి సారించి పూర్తిస్థాయిలో పన్నులను వసూలు చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించడంతోపాటు ఆయా వార్డు పరిధిలో రోజువారీగా చేసిన వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయడంతో పాటు ఫోటోలను కూడా ఎప్పటికప్పుడు తీసి వాట్సప్ ద్వారా అప్లోడ్ చేయాలన్నారు. దీనికి తోడు వార్డు స్థాయిలోనే సచివాలయాల్లో జనన, మరణ, వివాహ ధ్రువీకరణ నిర్వహించాలన్నారు. ఇందుకు ఆయా వార్డు కార్యదర్శులు బాధ్యత వహించాలని కమిషనర్ ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్య వహిస్తే ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. శానిటరీ ఇన్స్ పెక్టర్లు, ఆయా సచివాలయాల పారిశుద్ధ్య కార్యదర్శులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధికి మహర్దశ.

**తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప.**

ప్రజా భూమి ,లేపాక్షి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పల్లె పండుగ కార్యక్రమం తో గ్రామాల అభివృద్ధికి మహర్దశ కలిగిందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లేపాక్షి తో పాటు కంచి సముద్రం గ్రామంలో సిసి రహదారుల నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మండల కేంద్రమైన లేపాక్షిలో 15 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ ఆదినారాయణతో పాటు టిడిపి కన్వీనర్ జయప్ప భూమి పూజ చేశారు .ఈ సందర్భంగా కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి ఉందన్నారు. ప్రధానంగా గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల పనులను అన్ని గ్రామాల్లో చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం పాలనలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన వెంటనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి 4,500 కోట్లు రూపాయలు మంజూరు చేయడం హర్షదాయకమన్నారు. డిసెంబర్ చివరి నాటికి ప్రస్తుతం మంజూరైన పనులను పూర్తి చేసే విధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అవసరమైన చర్యలను చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కంచి సముద్రం ఎస్సీ కాలనీలో 10 లక్షల రూపాయలతో సిసి రహదారి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రమేష్, నాయకులు ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్ లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యమేలుతున్న మెడిసిన్ మాఫియా.....

**-ఉమ్మడి జిల్లాలో 2 వేలకు పైగా మెడికల్ షాపులు**
**-ఇష్టారాజ్యంగా నిర్వహణ**
**-ఫార్మసిస్టులు లేని దుకాణాలే ఎక్కువ**
**-ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందుల విక్రయాలు**
**-విచ్చలవిడిగా యాంటీ బయాటిక్స్, పెయిన్ కిల్లర్స్ అమ్మకాలు**
**-నామమాత్రపు చర్యలకే పరిమితమైన అధికారులు**

ప్రజాభూమి, హిందూపురంటౌన్



ఉమ్మడి జిల్లాలో మెడిసిన్ రాజ్యమేలుతూ మాఫియాగా తయారైంది. మందుల దుకాణాలను ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. దుకాణం నిర్వహించే వ్యక్తి ఫార్మసిస్ట్ అయి ఉండాలన్న నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. ఏమాత్రం అవగాహన లేని వారు మందులను విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. సంబంధిత అధికారులు దుకాణ యజమానులు ఇచ్చే నెలవారీ మామూళ్లు పుచ్చుకుంటూ తనిఖీలు నామమాత్రంగా నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. వైద్యులు ధ్రువీకరించిన మందుల చీటి ఉంటేనే మందులు ఇవ్వాల్సి ఉండాలన్న నిబంధన కూడా ఎక్కడా అమలు కావడం లేదు. జిల్లాలో మెడికల్ షాపులు... ప్రొవిజన్ స్టోర్స్ మాదిరిగా విచ్చలవిడిగా ఏర్పాటవుతున్నాయి. కొద్ది రోజుల పాటు మెడికల్ షాపుల్లో పని చేసిన వారంతా సొంతంగా దుకాణాలు తెరుస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే దాదాపు 70 శాతం వరకు ఫార్మసిస్టులు లేని దుకాణాలే ఉన్నాయని తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2030 వరకు మెడికల్ షాపులున్నాయి. ఇందులో హెూల్ సేల్ 365 వరకు కాగా, రిటైల్ దుకాణాలు 1,605 వరకు ఉన్నాయి. ఒక్క హిందూపురం పట్టణంలోనే బాదాపు 110 వరకు మె డికల్ షాపులు ఉన్నాయి. మారుమూల ప్రాంతం అయిన అమరాపురంలో 4 షాపులు ఉన్నాయి. ఇవి కాక గ్రామాల్లో సైతం మెడికల్ షాపులు ఉన్నాయి. వీటితో పాటు ఎక్కడైనా ఆస్పత్రి కొత్తగా ఏర్పాటు చేస్తున్నారంటే దానికి అనుసంధానంగా ముందుల దుకాణం పెట్టడానికి పోటీ విపరీతంగాఉంటోంది. జిల్లాలో కొన్ని మల్టీస్పెషాలిటీ అస్పతుల్లో మందుల దుకాణం ఏర్పాటుకు పోటీ దారులు లక్షల రూపాయలు గుడ్ విల్ ఇచ్చేందుకు వెనకాడటం లేదు. మందుల దుకాణంలో వచ్చే ఆదాయం ఎక్కువగా ఉండటంతో ఆస్పత్రుల వర్గాలే సొంతంగా మెడికల్ షాపులను ఏర్పాటు చేసుకుంటున్నారు.

### నామమాత్రపు తనిఖీలు

జిల్లాలో మందుల దుకాణాల నిర్వహణపై ఔషధ నియంత్రణ శాఖ సహాయక సంచాలకుడి పర్యవేక్షణతో పాటు డ్రగ్ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణ కూడా ఉంటుంది. అయితే వీరు నామమాత్రపు తనిఖీలు నిర్వహస్తూ చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాదిలో దాదాపు 270 వరకు కేసులు నమోదు అయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో అనంతపురం నగరంలోనే ఎక్కువగా నమోదు అయినట్లు చెబుతున్నారు. ఎప్పుడు... ఎక్కడా నమోదు చేశారో వారికే తెలియాలి. ఉమ్మడి జిల్లాలో హిందూపురం అతి పెద్ద పట్టణం ఇక్కడ రెగ్యులర్ గా డ్రగ్ ఇన్స్ పెక్టర్ లేక పోవడం ఔషధ నియంత్రణ శాఖ పనితీరుకు అద్దం పడుతోంది. సంబంధిత శాఖాధికారులు పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తే వందల కొద్ది కేసులు నమోదు చేసే అవకాశం ఉంటుంది. జిల్లా అధికారుల సరైన చర్యలు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు. మందుల దుకాణాలకు లైసెన్సులున్నాయా...? సంబంధిత సర్టిఫికెట్ ఉన్న ఫార్మసిస్ట్ దుకాణం నిర్వ హిస్తున్నారా, మందుల ఇచ్చే అనుభవం ఉందా...? తదితర విషయాలపై పూర్తి స్థాయిలో విధిగా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా అధికార దుకాణాలపై దృష్టి సారించి జరుగుతున్న పొరపాట్లను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కొనుగోలుదారులు కోరుతున్నారఅర్హతనుభవం లేని వ్యక్తులు నిర్వహించే మందుల దుకాణాల వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది.

### నిబంధనల అమలెక్కడ...

మందుల దుకాణాల్లో ఫార్మసిస్టు మాత్రమే మందులు ఇవ్వాల్సి ఉంటుంది. దుకాణం నిర్వహిస్తున్న సమయాల్లో ఆయన పర్యవేక్షణలోనే మందుల విక్రయాలు జరగాలి. అయితే సింహ భాగం రిటైల్ దుకాణాల్లో ఫార్మసిస్టు లేదు.. పట్టణాల్లోనే ఈ పరిస్థితి కొనసాగుతుంటే ఇక గ్రామాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. గ్రామాల్లో అయితే ఎలాంటి ఫార్మసిస్ట్ పత్రం లేకుండానే మందులు విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇతరుల సర్టిఫికెట్లను అద్దెకు తెచ్చుకుని దుకాణాలను నడుపుతున్నారు. ఎంబీబీఎస్ వైద్యులు సిఫార్సు చేసిన మందుల చీటి ఆధారంగానే జలుబు, జ్వరం, వంటి చిన్న చిన్న రోగాలకు సైతం మందుల ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ప్రిస్క్రిప్షన్ లేకుండానే చిన్న పిల్లలు వెళ్లి అడిగినా మందు బిళ్లలు ఇచ్చేస్తున్నారు. ఇక దుకాణాల్లో కొనుగోలుదారులకు ఎలాంటి బిల్లులు ఇవ్వడం లేదు. తెచ్చే మందులకు, విక్రయించే మందులకు ఎలాంటి రిజిస్టర్లు అమలు చేయడం లేదు. ఎవరైనా రీయింబర్స్మెంట్ కోసం కొనుగోలు చేసేందుకు బిల్లులు అడిగితే ఎమ్మార్పీ ధరలు, దానిపై జీఎస్టీ వేసి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. పలు దుకాణాలకు జీఎస్టీ కూడా లేకపోవడం విశేషం.

**అర్హతలేని వారిని నియమిస్తే చర్యలు- రమేష్ రెడ్డి, ఏడీ,**

జిల్లా ఔషధనియంత్రణ శాఖ జిల్లాలోని ప్రతి మెడికల్ షాపులో అర్హత ఉన్న ఫార్మసిస్టను మాత్రమే నియమించుకోవాలి. అర్హత లేని వారిని నియమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అలా నియమించారో.. లేదో తెలుసుకోవడానికి పని చేస్తున్న సిబ్బంది పాన్ కార్డు, బ్యాంకు ఖాతాల వివరాలు అడిగి తెచ్చుకున్నాం. జీతాలు వారి ఖాతాల్లోనే పడాలి. డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్ లకు మాత్రమే మందులు ఇవ్వాలి. ప్రజలు కూడా ఇష్టారాజ్యంగా మందులు కొనుగోలు చేసి వాడుకోరాదు. అలా వాడుకుంటే దీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలు వస్తాయి. మెడికల్ షాపు వారు అమ్మిన ప్రతి మందుకు బిల్లులు ఇవ్వాలి. ప్రజలు కూడా అడిగి తీసుకోవాలి. బిల్లులు ఇవ్వకుండా మందులను విక్రయిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం..

# మహర్షి వాల్మీకి వారసులకు ఎస్టీ రిజర్వేషన్ టీడీపీతోనే సాధ్యం

**వాల్మీకి జయంతి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**
**పవర్ ఆఫీస్ వద్ద వాల్మీకి మహర్షి విగ్రహానికి ఘన నివాళులు**
**జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఎస్టీ సాధన దూరమైంది : ఎమ్మెల్యే దగ్గుపాటి**

ప్రజాభూమి, అనంతపురము



రామాయణాన్ని రచించి, సమాజాన్ని సన్మార్గంలో నడిపించిన గొప్ప మహానీయుడు వాల్మీకి మహర్షి అని, అలాంటి మహానుభావుడి వారసులైన వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లా కేంద్రంలో గురువారం మహర్షి వాల్మీకి రాష్ట్ర స్థాయి జయంతి వేడుకల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే.పార్థసారథి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజులు పాల్గొన్నారు. ముందుగా పవర్ ఆఫీస్ వద్ద ఉన్న వాల్మీకి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుల్పించారు. అనంతరం గుత్తి రోడ్డులోని బల్లా కన్వేన్షన్ హాల్లో రాష్ట్ర స్థాయి వేడుకల్ని నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో పలు ప్రాంతాల నుంచి వాల్మీకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి జీవితాన్ని స్పృశించే విధంగా రామాయణాన్ని వాల్మీకి మహర్షి రచించారన్నారు. ఆయన కేవలం ఒక కవి మాత్రమే కాదని.. ఆయన సమాజానికే మార్గదర్శి అని అభిప్రాయపడ్డారు. కొండ ప్రాంతాల్లో ఉంటూ నాగరికతను నేర్పిన గొప్ప వ్యక్తి వాల్మీకి మహర్షి అన్నారు. మన జిల్లాలో అత్యధికంగా బోయలు ఉన్నారని, వారు ఎప్పటి నుంచి తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుకుంటున్నారన్నారు. ఆ రోజు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడే అసెంబ్లీలో ఈ అంశంపై తీర్మానం చేశారన్నారు. కానీ ఆ తర్వాత పార్లమెంట్ లో దీనిని సాధించే సమయానికి తెలుగుదేశం పార్టీ అధికారంలో లేకపోయింద న్నారు. జగన్ రెడ్డి వలనే వాల్మీకులకు అన్యాయం జరిగిందన్నారు. వాల్మీకుల న్యాయంగా అడుగుతున్న ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని ఎప్పటికైనా సాధించేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగర డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర బి.సి.వెల్ఫేర్, సెక్రటరీ పోలా భాస్కర్, ఐఏఎస్,ఏపి బీసీ వెల్ఫేర్ సంచాలకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,ఐ.ఏ.ఎస్, మాజీ మేయర్ ఎం.స్వరూప, మాజీ జెడ్పీ చైర్మన్ పూల నాగరాజు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తలారి ఆదినారాయణ, తెలుగుదేశం పార్టీ వాల్మీకి సాధికార సమితి నాయకుడు మణిరవి, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# "అనంత"లో ఘనంగా మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు








ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు అనంత పురంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఎంతో భక్తిశ్రద్ధలతో సాగింది. ఇందులో భాగంగా ఉదయం అనంతపురం నగరంలోని పవర్ ఆఫీస్ దగ్గర మహర్షి వాల్మీకి విగ్రహానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించిన అనంతరం గుత్తి రోడ్ లో ఉన్న బల్లా కన్వెన్షన్ హాల్లో సభా కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే.పార్థసారథి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మడకశిర ఎమ్మెల్యే యంయస్ .రాజు, నగర డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర బి.సి.వెల్ఫేర్ సెక్రటరీ ఐఏఎస్ అధికారి పోలా భాస్కర్, ఏపి బీసీ వెల్ఫేర్ సంచాలకులు, మేనేజింగ్ డైరెక్టర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఏ.మల్లికార్జున, జిల్లా కలెక్టర్ ఐఏఎస్ అధికారిడాక్టర్ వినోద్ కుమార్.వీ., మాజీ మేయర్ ఎం.స్వరూప, మాజీ జెడ్పీ చైర్మన్ పూల నాగరాజు, వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు రామాయణ గాథ పాత్ర ధారులుగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన రామాయణం నాటిక ఆకట్టుకుంది.





v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677